



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు






సంపుటి : 11 సంచిక :177 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 3 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE :177 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 3 MARCH 2025 PRICE : 5/- RS

*Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur*


## వాళ్లిద్దరికీ బుద్ధి లేదు... కనీసం నీకైనా ఉంది అనుకున్నాం పవన్ కల్యాణ్

- ఇటీవల పోసాని అరెస్ట్
- తీవ్రంగా తప్పుబట్టిన లక్ష్మీపార్వతి
- ఇది కక్ష సాధింపు అంటూ ఆగ్రహం



**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణ మురళిని ఇటీవల రాయచోటి పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం, సినీ పరిశ్రమలో వర్గ భేదాలు సృష్టించడం వంటి అనేక ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఏపీలో పోసానిపై దాదాపు 11 కేసుల వరకు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో, ఆయన అరెస్ట్ పై వైసీపీ మహిళా నేత లక్ష్మీపార్వతి స్పందించారు.గతంలో నంది అవార్డుల విషయంలో పోసాని మాట్లాడిన దాంట్లో తప్పేమీ లేదని అన్నారు. ఇది అన్యాయం... అవార్డులన్నీ ఓ వర్గం వారికే ఇస్తున్నారు... ఈ అవార్డు నేను తీసుకోను అని పోసాని అనడంలో తప్పేమైనా ఉందా? అని ప్రశ్నించారు. మన దేశంలో భారతరత్న వంటి అవార్డులను, పద్మ భూషణ్, పద్మశ్రీ అవార్డులు కూడా తిరస్కరించిన వాళ్లు ఉన్నారని వెల్లడించారు. ప్రముఖ గాయని ఎస్.జానకి కూడా గతంలో పద్మభూషణ్ అవార్డును తిరస్కరించారని లక్ష్మీపార్వతి గుర్తుచేశారు. అప్పటి ప్రభుత్వాల తీరు సరిగా లేదన్న కారణంతో అవార్డులు తిరస్కరిస్తున్నామని వారంతా చెప్పారని వివరించారు. "పోసాని కృష్ణమురళి కూడా ఆ విధంగానే తనకు వచ్చిన అవార్డును తిరస్కరించారు. ఈ అవార్డు న్యాయబద్ధంగా రాలేదు... ఇందులో ఒకే వర్గానికి ప్రాధాన్యత కనిపిస్తోందని ఆయన విమర్శించారు. ఆయన ఎప్పుడో విమర్శిస్తే... ఆ విషయాన్ని ఇవాళ తీసుకువచ్చి ఆయనపై కేసు పెట్టారు. ఆయనకు డాక్టర్లు ఎన్ని ఆపరేషన్లు చేశారో మాకు తెలుసు. ఆయనకు నెల రోజుల పాటు గొంతు పోయింది. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని ఈ విధంగా వేధిస్తున్నారు. ఎక్కడో కేసు పెట్టారు. అది కూడా... మనోభావాలు దెబ్బతిన్నాయట. ఏమయ్యా... మీ వల్ల ఎంతమంది మనోభావాలు దెబ్బతిన్నాయో తెలియదా! మీ వల్ల ఎన్టీఆర్ మనోభావాలు దెబ్బతినలేదా, నా మనోభావాలు దెబ్బతినలేదా... రోజా, జగన్, భారతమ్మ... వీళ్లందరి మనోభావాలు దెబ్బతినలేదా? మీరు సాగించిన అకృత్యాలు, అరాచకాలు, అన్యాయాలు... అన్నీ ఇన్నీ కావు! తప్పులన్నీ మీరే చేస్తారు... పోలీసులపై మీరు చేసిన దాడులు ఎంత భయంకరమైనవో తెలియదా! వాటిపై మాత్రం కేసులు ఉండవు... వాటన్నింటినీ కొట్టేయించుకుంటారు. ఇవాళ తనకు అవార్డు వద్దన్నందుకు పోసానిని ఎక్కడో కడప జిల్లాలోని జైలులో పెడతారు. 65 ఏళ్ల వయసున్న వ్యక్తిని ఇబ్బంది పెడుతున్నారు. అయినా మీకు న్యాయం ఎక్కడుంది? అప్పుడు కూడా 75 ఏళ్ల వయసున్న వ్యక్తిని (ఎన్టీఆర్ ను) అన్యాయంగా గద్దె దించి, ఆయన ప్రాణాలు పోవడానికి కారకులు అయ్యారు. ఈరోజు కూడా... నేను రాజకీయాలకు

వివరాలు 2లో..

## స్మగర్లు, దేశద్రోహులను సినిమాల్లో హీరోలుగా చూపిస్తున్నారు

- హైదరాబాదులో నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ
- హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- హీరోల పాత్రలపై దర్శకులు తీరు మార్చుకోవాలని హితవు
- చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని సూచన



**పెన్ పవర్ డెస్క్:** దేశంలో సినీ రంగం పోకడలపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. సినిమాల్లో హీరో పాత్రల తీరుపై దర్శకులు పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఒకప్పుడు సినిమాల ద్వారా ప్రజలకు మంచి సందేశం వెళ్లేదని... ఇప్పుడు స్మగ్లర్లు, దేశ ద్రోహులు, సమాజంలో తప్పుడు విధానాలు పాటించేవాళ్లతో హీరో పాత్రలకు రూపకల్పన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతి కాదని, దీనివల్ల ఎలాంటి సందేశం వెళుతుందో దర్శకులు ఒకసారి ఆలోచించాలని అన్నారు. చెడ్డ పనులను ఎప్పుడూ గొప్పగా చూపించకూడదని, దీని ప్రభావం పిల్లలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సినిమా రంగం బాధ్యతాయుతమైన మాధ్యమంగా ఉండాలని వెంకయ్యనాయుడు అభిలషించారు. ఇటీవల కన్నుమూసిన తెలుగు చిత్ర పరిశ్రమ తొలి తరం నటి, నిర్మాత కృష్ణవేణి సంస్మరణ సభ నేడు హైదరాబాదులో ఫిలింనగర్ కల్చరల్ క్లబ్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా వెంకయ్యనాయుడు ఈ వ్యాఖ్యలు చేశారు.

## నా కుమార్తెకు పోకిరీల వేధింపులు



**పెన్ పవర్ డెస్క్:** మహారాష్ట్రలో శాంతిభద్రతలపై కేంద్ర యువజన వ్యవహారాల శాఖ సహాయ మంత్రి రక్షా ఖడ్సే ఆందో ళన వ్యక్తం చేశారు. జల్‌గావ్ జిల్లా ముక్తాయ్‌నగర్‌లో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న తన కుమార్తెను కొందరు యువకులు వేధించారని పేర్కొ న్నారు. ఇందుకు సంబంధించి తాజాగా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు."మహాశివరాత్రి సం దర్భంగా మా ప్రాంతంలో ఏటా సంత్ ముక్తాయ్ యాత్ర నిర్వహిస్తారు. ఇటీవల నిర్వహించిన స్నేహితులతో కలిసి ఆ యాత్రకు వెళ్తానని నా కుమార్తె కోరడంతో సెక్యూరిటీ సాయంతో అక్కడకు పంపించాను. ఆ సమయంలో కొందరు యువకులు వారిని వెంబడించి వేధించారు. అడ్డుకున్న భద్రతా సిబ్బందిపైనా దురుసుగా ప్రవర్తించారు. గుజరాత్ పర్యటన నుంచి నేను

వివరాలు 2లో..

## చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్

- ఈ నెల 8న లండన్ లో ఇళయరాజా సింఫనీ
- ఇళయరాజాను కలిసి స్వయంగా అభినందించిన సీఎం స్టాలిన్
- ఇళయరాజాని ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస అని అభివర్ణన



**పెన్ పవర్ డెస్క్:** సంగీత జ్ఞాని ఇళయరాజా మార్చి 8వ తేదీన లండన్ లో భారీ సింఫనీ నిర్వహించబోతున్నారు. ఆసియాకు చెందిన వారు గతంలో ఎవరూ సింఫనీ నిర్వహించిన

వివరాలు 2లో..

## సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్

- గతంలో అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లారని ఆయనపై ఆరోపణలు
- సిసోడియా నేతృత్వంలో విచారణ జరిపించిన ప్రభుత్వం
- రఘురామకృష్ణరాజును వేధించిన ఘటనలోనూ సునీల్ కుమార్ పాత్ర




**పెన్ పవర్ డెస్క్:** ఆంధ్రప్రదేశ్ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ పై రాష్ట్ర ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. సర్వీసు నిబంధనలు ఉల్లంఘించారని తేలడంతో సునీల్ కుమార్ ను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సీఐడీ చీఫ్ గా వ్యవహరించిన సమయంలో ఆయన ముందస్తు అనుమతి లేకుండా విదేశీ పర్యటనలు చేశారని ఆరోపణలు వచ్చాయి. జార్జియాకు వెళ్లినపుడు మాత్రమే పర్మిషన్ తీసుకున్నారని, స్వీడన్ యూకే, యూఏఈ సహా పలు దేశాల పర్యటనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతి

వివరాలు 2లో..

## కరెన్సీ కుదేలు.. ఇరాన్ ఆర్థిక మంత్రిపై అభిశంసన వేటు



**పెన్ పవర్ డెస్క్:** ఇరాన్ కరెన్సీ నానాటికి పతనమవుతోంది. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పరిస్థితి మరింత దిగజారింది. కరెన్సీ కుప్పకూలిపోవడంపై స్థానికంగా తీవ్ర ఆందోళనలు నెలకొన్నాయి. ఆర్థిక నిర్వహణలో లోపాలు ఉన్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ పరిణామాల నడుమ.. దేశ ఆర్థికశాఖ మంత్రి అబ్దొల్‌నాజెర్ హెమ్మతి అభిశంసనకు గురయ్యారు. ఆదివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి అనుకూలంగా 273 మంది సభ్యుల్లో 182 మంది ఓటేసినట్లు స్పీకర్ ఖాలిబఫ్ వెల్లడించారు. ఇరాన్ రాజ్యాంగం ప్రకారం.. మంత్రి తొలగింపు వెంటనే అమల్లోకి వస్తుంది. ఇరాన్‌లో మసూద్ పెజెష్కియాన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల వ్యవధిలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఓటింగ్ ప్రక్రియ సందర్భంగా దేశాధ్యక్షుడు పెజెష్కియాన్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ప్రస్తుతం పశ్చిమ దేశాలతో పోరాటంలో చిక్కుకుందని

వివరాలు 2లో..

## జగనన్న మోసపోయాడు అంతే

- సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టిన విడదల రజని
- తామంతా జగనన్నకే ఓటేశాం అంటూ ఓ మహిళ వెల్లడి
- జగనన్న ఈవీఎంల కారణంగానే ఓడిపోయాడన్న మహిళ



**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ నేత, మాజీ మంత్రి విడదల రజని సోషల్ మీడియాలో ఆసక్తికర పోస్టు పెట్టారు. జనం ఎవరూ జగనన్నను మోసం చేయలేదు, జగనన్న మోసపోయాడు అంతే అంటూ ఆ పోస్టులో పేర్కొన్నారు. పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ప్రజా నాయకుడు జగనన్న అని కీర్తించారు. ఈ మేరకు విడదల రజని ఓ వీడి యోను కూడా పంచుకున్నారు. ఆ వీడియోలో విడదల రజని కార్లో కూర్చుని ఉండగా... ఓ మహిళ కారు విండో వద్ద నిలుచుకుని మాట్లాడడం చూడొచ్చు. "మేం అందరం జగనన్నకే ఓటేశాం అక్కా... మేం మోసం చేయలేదు అక్కా... మాకు తెలిసిన వాళ్లకూడా జగనన్నకే ఓటేశారు అక్కా...

వివరాలు 2లో..

## మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు...



**పెన్ పవర్ డెస్క్:** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉ మ్మడి కృష్ణా జిల్లా ఉయ్యూరులో ఓ శు భకార్యానికి హాజర య్యారు. టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీవైవీబీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె స్నేహ, రాజేశ్ల నిశ్చితార్థానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కాబోయే

వివరాలు 2లో..

## ఆవిర్భావ సభ సమన్వయ కమిటీని ప్రకటించిన జనసేన

- మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ
- పవన్ సొంత నియోజకవర్గం పిఠాపురంలో సభ
- ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న జనసేన హైకమాండ్



**పెన్ పవర్ డెస్క్:** పవన్ కల్యాణ్ నాయకత్వం లోని జనసేన పార్టీ ఆవిర్భావ సభ మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించాక నిర్వహిస్తున్న తొలి ఆవిర్భావ సభ కావడంతో జనసేన వర్గాలు ఈ సభను ప్రతిష్ఠాత్మకంగా

వివరాలు 2లో..

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా

- హైదరాబాద్ కవాడిగూడలో కిషన్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రెస్ మీట్
- రెండు తెలుగు రాష్ట్రాల కోసం పనిచేయాలని చంద్రబాబు సూచించారని వెల్లడి
- వరంగల్ ఎయిర్ పోర్టు క్లియరెన్స్ తన హయాంలో జరగడం సంతోషదాయకమని వివరణ
- ఒకప్పుడు వరంగల్ ఎయిర్ పోర్టు ఆసియాలోనే అతి పెద్దదని స్పష్టీకరణ



**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నేడు హైదరాబాద్ లోని కవాడిగూడలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ మీ డియా సమావేశంలో మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... తాను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారని... నువ్వు కేవలం ఆంధ్రప్రదేశ్ కోసం మాత్రమే పనిచేయకుండా, రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం

వివరాలు 2లో..

## ఉగాది నుంచి గద్దర్ అవార్డులు



**పెన్ పవర్ డెస్క్:** సినిమా రంగం లో విశేష ప్రతిభ కనబర్చే వారికి ఇవ్వనున్న గద్దర్ అవార్డులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. వచ్చే ఉగాది నుంచి గద్దర్ ఫిలిం అవార్డులను ప్రదానం చేస్తామని ఆయన తెలిపారు. ఆదివారం (మార్చి 2) హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో శ్రీభక్త రామదాసు జయంతి ఉత్సవాలు నిర్వహించారు. మంత్రి సీతక్క జ్యోతి వెలిగించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సంగీత నాటక అకాడమీ సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ..

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# ఉక్రెయిన్ సంక్షోభం : యుద్ధం ముసుగులో దోపిడీ కథ!

ఉక్రెయిన్ ప్రస్తుత పరిస్థితి దయనీయంగా మారింది. దేశం యుద్ధభూమిగా మారిపోయింది, ప్రజలు అనేక ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. మౌలిక వసతుల ధ్వంసం, నిరాశ్రయులుగా మారిన ప్రజలు, ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం.. ఇవన్నీ ఉక్రెయిన్ సంక్షోభానికి అద్దం పడుతున్న అంశాలు. యుద్ధం వలన దేశం నష్టపోయినదానికంటే ఎక్కువగా విదేశీ శక్తులపై ఆధారపడే పరిస్థితిలోకి దిగజారింది.

**అమెరికా పెట్టుబడులు.. ఉక్రెయిన్ ఆర్థిక స్వాతంత్ర్యంపై ముప్పు**

యుద్ధం కారణంగా ఉక్రెయిన్ భారీ ఖర్చులను భరించాల్సి వచ్చింది. అమెరికా సహా పాశ్చాత్య దేశాలు ఉక్రెయిన్‌కు ఆర్థిక, సైనిక సహాయాన్ని అందించాయి. అయితే ఇది ఉచిత సాయమా? అసలు ఉక్రెయిన్ భవిష్యత్తు కోసం ఆ దేశాలను అడ్డుకోవటానికి అమెరికా నిజంగా కృషి చేస్తుందా? అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, ఉక్రెయిన్ తన ఖనిజ సంపదను, సహజ వనరులను తక్కువ ధరకే విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలు తమ పెట్టుబడులకు బదులుగా ఉక్రెయిన్ ఖనిజాలపై హక్కులు సాధిస్తున్నాయి. భవిష్యత్తులో ఉక్రెయిన్ తన సైనిక సహకారాన్ని కూడా కోల్పోయే ప్రమాదం ఉంది. ఇది ఆ దేశ భద్రతా వైపునూ మరింత సంక్షోభంలోకి నెట్టే అవకాశం ఉంది.

**రష్యా ముప్పు ఇంకా తీరలేదు**

రష్యా నుంచి ఉక్రెయిన్‌కి ముప్పు ఇంకా తగ్గలేదు. భూభాగాలను ఆక్రమించుకోవడం, ఉక్రెయిన్‌పై ఆధిపత్యాన్ని ప్రదర్శించడానికి రష్యా నిరంతరం కృషి చేస్తోంది. అమెరికా పెట్టుబడిదారులు తాము కోరుకున్నదాన్ని తీసుకుని వెళ్ళిన తర్వాత ఉక్రెయిన్ మరింత అసహాయ స్థితిలో చిక్కుకునే అవకాశముంది. అప్పటివరకు తాము సహాయం చేస్తున్నట్లు కనిపించినా, ఆ తర్వాత ఉక్రెయిన్‌ను పూర్తిగా విడిచిపెట్టే అవకాశాన్ని కొట్టిపారేయలేము.

**కొనసాగుతున్న యుద్ధాలు.. ఇతర దేశాలకు గుణపాఠం**

ఉక్రెయిన్ పరిస్థితి ప్రపంచ దేశాలకు ఒక గుణపాఠంగా మారాలి. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, స్వలాభాల కోసం పెద్ద దేశాలు ఇతర చిన్న దేశాలను తమ ఆటలోకి లాగుతూ, వారిని వినాశనపు దారిలో నడిపిస్తున్నాయి. ఉక్రెయిన్‌తో జరిగినది, భవిష్యత్తులో మరే దేశానికైనా జరిగే ప్రమాదాన్ని సూచిస్తుంది. అంతర్జాతీయ రాజకీయాల్లో స్వతంత్రంగా వ్యవహరించకపోతే, విదేశీ ఆధీనతలోకి వెళ్లిపోతే, తీరని నష్టాన్ని చవి చూడాల్సి వస్తుందని ఈ ఉదంతం స్పష్టంగా తెలియజేస్తుంది.

ప్రపంచ దేశాలు ఈ పరిస్థితిని గమనించి, తమ భద్రత, ఆర్థిక స్వావలంబనపై దృష్టి పెట్టాలి. యుద్ధాల వల్ల ఆర్థికంగా, రాజకీయంగా దేశాలు క్షీణించి, ఇతర దేశాల ఆధీనంలోకి వెళ్లే ప్రమాదం పెరుగుతోంది. ఉక్రెయిన్ గుణపాఠం ద్వారా ఇతర దేశాలు తమ భవిష్యత్తు కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలి. లేకపోతే, మరో దేశం కూడా ఉక్రెయిన్ తరహా భవితవ్యాన్ని ఎదుర్కొవలసిన పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది.

# వాళ్లిద్దరికీ బుద్ధి లేదు... కనీసం నీకైనా ఉంది అనుకున్నాం పవన్ కళ్యాణ్

- మొదటి పేజీ తరువాయి

దూరంగా ఉంటాను అన్న వ్యక్తిని కక్షపూరితంగా అరెస్ట్ చేశారు. పవన్ గారూ... మిమ్మల్ని అడుగుతున్నాను... ఆ రోజు ఆయన భార్యను మీరెంత విమర్శించారండీ! ఏరోజైనా ఆయన భార్య ఇంట్లోంచి బయటికి వచ్చిందా? అటువంటి ఆమెపై కూడా మీ మనుషులను పంపించి నిందలు వేయించారే... ఇప్పుడు కక్ష తీర్చుకోవడానికి ఈ విధంగా చేస్తున్నారా... ఇదేం న్యాయమండీ పవన్ కళ్యాణ్ గారూ! కొంచెమైనా మీరు ఆలోచించరా...!
ఆ తండ్రీకొడుకులకు (చంద్రబాబు, లోకేశ్) ఎలాగూ బుద్ధి లేదు... కనీసం మీకైనా బుద్ధి ఉందని మేం అనుకుంటున్నాం. కానీ మీరు కూడా ఈ విధంగా ప్రవర్తిస్తుంటే ఇక ప్రజాస్వామ్య వ్యవస్థ ఎటుపోతుందో! రాష్ట్రంలో పూర్తి అరాచకంతో కూడిన వ్యవస్థ, దాష్టీక
పరిపాలన కనిపిస్తోంది. ఏపీ ప్రజలకు మీరు ఒరగబెట్టిందేమీ లేదు... అటు వంశీని, ఇటు పోసానిపై.. ఇలా వైసీపీ నేతలపై కేసులు పెట్టుకుంటూ పోతున్నారు" అంటూ లక్ష్మీపార్వతి ధ్వజమెత్తారు.

## చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లిన సీఎం స్టాలిన్

- మొదటి పేజీ తరువాయి

దాఖలాలు లేవు. ఈ నేపథ్యంలో, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేడు చెన్నైలో ఇళయరాజా నివాసానికి వెళ్లారు. లండన్ లో భారీ ఆర్కెస్ట్రా ప్రదర్శనకు ధైర్యంగా ముందుకొచ్చారంటూ ఇళయరాజాను స్టాలిన్ అభినందించారు. ప్రపంచవ్యాప్త తమిళ ప్రజల సంగీత శ్వాస... ఇళయరాజా అని అభివర్ణించారు. ఈ సందర్భంగా స్టాలిన్... శాలువా కప్పి ఇళయరాజాను సత్కరించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ తనను కలవడం పట్ల దిగ్గజ సంగీత దర్శకుడు ఇళయరాజా సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఎంతో బిజీ షెడ్యూల్ లో కూడా సీఎం స్టాలిన్ తన నివాసానికి రావడం, కొంతసేపు తనతో ముచ్చటించడం సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. సంగీతం పట్ల ముఖ్యమంత్రి స్టాలిన్ అభిరుచి తనను ఆనందానికి గురిచేసిందని తెలిపారు.

## నేను కేంద్ర మంత్రి అయ్యాక చంద్రబాబు ఓ సూచన చేశారు.... దాని ప్రకారమే నడుచుకుంటున్నా

- మొదటి పేజీ తరువాయి

పనిచేయాలి అని గైడెన్స్ ఇచ్చారని వెల్లడించారు. ఏపీ విమానయాన రంగం అభివృద్ధికి ఎంత కృషి చేస్తావో, తెలంగాణ విమానయాన రంగం అభివృద్ధి కోసం కూడా అంతే పాటుపడాలి అని చెప్పారు అని వివరించారు.కేంద్రమంత్రిగా ఎంతో అనుభవం ఉన్న కిషన్ రెడ్డి కూడా తనకు మార్గదర్శిగా నిలిచారని, పెద్దల అనుభవాన్ని ఆసరాగా చేసుకుని తాను ముందుకు పోతున్నానని రామ్మోహన్ నాయుడు తెలిపారు. తాజాగా, వరంగల్ ఎయిర్ పోర్టుకు తన హయాంలోనే క్లియరెన్స్ రావడం సంతోషదాయకం అని పేర్కొన్నారు.
వరంగల్ ఎయిర్ పోర్టు గతంలో ఆసియాలోనే అతి పెద్ద విమానాశ్రయంగా ఉండేదని అన్నారు. 1981 వరకు వరంగల్ ఎయిర్ పోర్టులో ఏదో ఒక కార్యకలాపం జరుగుతూనే ఉండేదని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యాక దేశ విమానయాన రంగంలో ఓ విప్లవం మొదలైందని అన్నారు. గత పదేళ్లలో దేశంలో విమానాశ్రయాల సంఖ్య 79 నుంచి 150కి పెరిగిందని చెప్పారు. చిన్న నగరాల్లోనూ విమానాశ్రయాలు ఏర్పాటు చేశామని, ఇవాళ వరంగల్ మామునూరు ఎయిర్ పోర్టు క్లియరెన్స్
శుభవార్తను మీతో పంచుకోవడం సంతోషదాయకమని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.
మామునూరు విమానాశ్రయం క్లియరెన్స్ ఇక్కడి ప్రజల చిరకాల వాంఛ అని తెలిపారు. వరంగల్ వంటి పెద్ద నగరంలో ఎయిర్ పోర్టు విషయంలో గతంలో అడుగులు ముందుకు పడలేదని, ఇప్పుడది నెరవేరిందని అన్నారు.

## నా కుమార్తెకు పోకిరీల వేధింపులు

- మొదటి పేజీ తరువాయి

ఇంటికి రాగానే మా అమ్మాయి ఈ విషయం చెప్పింది. ఓ ఎంపీ లేదా కేంద్ర మంత్రి కుమార్తెకే ఇటువంటి దుస్థితి ఎదురైతే.. సాధారణ మహిళలు పరిస్థితి ఏంటో ఆర్థం చేసుకోవచ్చు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశా" అని కేంద్ర మంత్రి ఖడ్సే మీడియాకు వెల్లడించారు. ఇదే అంశంపై రక్షా ఖడ్సే మామ, మాజీ మంత్రి ఏక్‌నాథ్ ఖడ్సే మాట్లాడుతూ.. "ఈ యువకులపై గతంలోనూ పోలీసులకు ఫిర్యాదు లు వచ్చాయి. ఈ అబ్బాయిలు కరుడుగట్టిన నేరస్థులు. మహారాష్ట్రలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. నేరస్థులు పోలీసులకు భయపడటం లేదు. బాధిత అమ్మాయిలు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావడం లేదు. వారి తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెల పేర్లు బయటకు రావద్దని భావిస్తున్నారు. మాకు ప్రత్యామ్నాయం లేకనే ఫిర్యాదు చేశాం" అన్నారు.
"పోలీస్ స్టేషన్‌కు వెళితే రెండు గంటలు మమ్మల్ని కూర్చోబెట్టారు. అమ్మాయిల విషయం కావడంతో పునరాలోచించుకోవాలని పోలీసులు మాకు చెప్పారు. యువకులు పోలీసులపైనా దాడి చేసిన సందర్భాలున్నాయి. వాళ్లు ఎంతగా తెగిస్తారో వీటిని బట్టి ఊహించుకోవచ్చు. వీళ్లకు రాజకీయ నాయకుల అండ ఉంది. ఇదే విషయంలో డీఎస్పీ, ఐజీతోనూ మాట్లాడాను" అని ఖడ్సే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. నిందుతులు ఓ రాజకీయ పార్టీకి చెందినవాళ్లని, అందులో కొందర్ని పోలీసులు అరెస్టు చేశారని చెప్పారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. తాజా పరిణామంపై కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ మాట్లాడుతూ.. మహాయుతి ప్రభుత్వంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని మండిపడ్డారు.

## సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్

- మొదటి పేజీ తరువాయి

పొందలేదని సమాచారం. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సిసోడియా నేతృత్వంలోని కమిటీతో విచారణ జరిపించింది. విచారణలో కోడ్ ఆఫ్ కండక్ట్ కు విరుద్ధంగా ప్రవర్తించారని కమిటీ తేల్చింది. దీంతో ఐపీఎస్ ఆఫీసర్ సునీల్ కుమార్ ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. విదేశీ పర్యటనలతో పాటు సునీల్ కుమార్ పై పలు ఇతరత్రా ఆరోపణలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా వ్యవహరిస్తున్న రఘురామకృష్ణరాజును కస్టడీలో వేధింపులకు గురిచేసిన ఘటనలోనూ సునీల్ కుమార్ పాత్ర ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా, గతంలోనూ పీవీ సునీల్ కుమార్ పలు అరాచకాలకు పాల్పడ్డారని, చాలా మందిని నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించేలా దగ్గరుండి అధికారులను ఆదేశించారని ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.

## ఉగాది నుంచి గద్దర్ అవార్డులు

- మొదటి పేజీ తరువాయి

వాగ్గేయకారులకు, కళాకారులకు మా ప్రజా ప్రభుత్వం గౌరవం ఇస్తోందని తెలిపారు. సినీ ఇండస్ట్రీ వారితో పాటు వాగ్గేయకారులు, నాటకాలు వేసే వారికి కూడా అవార్డులు ఇస్తామని పేర్కొన్నారు. గానం అందరికీ వచ్చే కళ కాదని.. దానిని గౌరవంగా భావించాలన్నారు.
%ూశ్రీంశీ =ఘుం% : ఉగాదిలోపు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తాం కళలను ప్రజా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ధ కాలంగా కళాకారులకు నంది అవార్డులు ఇవ్వలేదని.. మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సినిమా కళాకారులను ప్రోత్సహించాలని నిర్ణయించిందని తెలిపారు. ఇందులో భాగంగానే సినీ రంగంలో విశేష ప్రతిభ కనబర్చిన వారికి ఇచ్చే నంది అవార్డుల స్థానంలో గద్దర్ అవార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అలాగే.. నాటక పోటీలను నిర్వహించి కళాకారులకు అవార్డులు ఇవ్వనున్నామని తెలిపారు

## కరెన్సీ కుదేలు.. ఇరాన్ ఆర్థిక మంత్రిపై అభిశంసన వేటు

- మొదటి పేజీ తరువాయి

తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ కఠినమైన పరిస్థితులు ఎదుర్కొంటోందని ఆర్థికశాఖ మంత్రి హెమ్మతి తెలిపారు. ద్రవ్యోల్బణం 35 శాతంగా ఉందని అంగీకరించిన ఆయన.. ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అయితే, దీనికి సమయం పడుతుందని చెప్పారు.
అణ్వస్త్ర కార్యక్రమాల కారణంగా అంతర్జాతీయ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ ఆర్థిక వ్యవస్థ కొన్నేళ్లుగా పతనావస్థలో ఉంది. 2015లో అగ్రరాజ్యంతో అణు ఒప్పందం చేసుకునే నాటికి ఒక డాలర్‌కు 32వేల రియాల్స్ ఉండేవి. కొంతకాలంగా భారీగా క్షీణిస్తూ వస్తున్న కరెన్సీ విలువ.. గతేడాది జులైలో పెజెష్కియాన్ అధికారం చేపట్టే సమయానికి 5.84 లక్షల రియాల్స్‌కు పడిపోయింది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల నాటికి 7.03 లక్షలకు చేరుకుంది. ఇటీవల అది మరింత పతనమై దాదాపు 9.30లక్షల రియాల్స్‌కు పడిపోయింది.

## మాజీ ఎమ్మెల్సీ రాజేంద్ర ప్రసాద్ కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన సీఎం చంద్రబాబు...

- మొదటి పేజీ తరువాయి

వధూవ రులకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వారికి తన ఆశీస్సులు అందించారు. చంద్రబాబు రాకతో నిశ్చితార్థ వేడుకలో భారీ కోలాహలం నెలకొంది. ఈ కార్యక్రమానికి జిల్లా టీడీపీ నేతలు, ఇతర ముఖ్యులు తరలివచ్చారు.

## జగనన్న మోసపోయాడు అంతే

- మొదటి పేజీ తరువాయి

మేం ఎంతమందిని అడిగినా, మేం జగనన్నకే వేశాం అని చెప్పారు... ఈవీఎంలు మోసం చేశాయి కానీ, అన్నను జనం మోసం చేయలేదు అక్కా" అంటూ ఆ మహిళ పేర్కొనడం వీడియోలో ఉంది. కాగా, ఎక్కడ్నించి వచ్చారు అంటూ ఆ మహిళను విడదల రజని ప్రశ్నించగా.... చోడవరం అంటూ ఆమె బదులిచ్చింది.

## ఆవిర్భావ సభ సమన్వయ కమిటీని ప్రకటించిన జనసేన

- మొదటి పేజీ తరువాయి

తీసుకున్నాయి.
తాజాగా, జనసేన ఆవిర్భావ సభ సమన్వయ కమిటీని ప్రకటించారు. కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సమన్వయ కమిటీ... క్రౌడ్ మేనేజ్మెంట్ కమిటీ, లాజిస్టిక్స్ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తుందని జనసేన పార్టీ ఓ ప్రకటనలో వెల్లడించింది.

**జనసేన ఆవిర్భాభ సభ సమన్వయ కమిటీ సభ్యులు వీరే...**

కందుల దుర్గేశ్.బాలినేని శ్రీనివాసరెడ్డి, ఏవీ రత్నం,కొత్తపల్లి సుబ్బారాయుడు, పి.హరిప్రసాద్, పడాల అరుణ, తమ్మినేని వెంకటేశ్వర్లు, పాలవలస యశస్వి, లింగోలు సత్యనారాయణ, యిర్రింకి సూర్యారావు

## రేవంత్ రెడ్డికి ఇష్టమని పూరీ, ఖీమా చేశాను: పాత ఇంటి ఓనర్ పార్వతమ్మ

వనపర్తిలో రేవంత్ రెడ్డి పర్యటన

బాల్యంలో తాము అద్దెకున్న ఇంటి ఓనర్ ను కలిసిన వైనం

రేవంత్ రెడ్డి వనపర్తిలో తననొక సెలబ్రిటీ చేశాడన్న పార్వతమ్మ




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు వనపర్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా, తన బాల్యంలో వనపర్తిలో అద్దెకున్న ఇంటి ఓనర్ పార్వతమ్మను కలిశారు. ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి తన ఇంటికి రావడం పట్ల పార్వతమ్మ ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ సందర్భంగా ఆమెను మీడియా పలకరించింది. ఇన్నేళ్లు గడిచినా తనను గుర్తుపెట్టుకుని సీఎం హెూదాలో రేవంత్ రెడ్డి తన ఇంటికి రావడం ఎంతో సంతోషంగా ఉందని పార్వతమ్మ చెప్పారు. తమ ఇంట్లో అద్దెకుంటున్న సమయంలో రేవంత్ రెడ్డి తనను పార్వతక్కా అని ఎంతో ఆప్యాయంగా పిలిచేవాడని ఆమె గుర్తుచేసుకున్నారు. ఇవాళ కూడా అదే ప్రేమతో పార్వతక్కా అని దగ్గరికి తీసుకున్నాడని తెలిపారు. తమ ఇంట్లో అందరినీ పేరుపేరునా పలకరించాడని తెలిపారు. ఇక రేవంత్ రెడ్డికి ఇష్టమైన పూరీ, ఖీమా చేసి పెట్టానని, తిన్నాడని ఆమె వెల్లడించారు. వనపర్తి నుంచి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ, ఇప్పటికీ నన్ను గుర్తుంచుకుని నా ఇంటికి రావడం రేవంత్ రెడ్డి గొప్ప మనసుకు నిదర్శనం అని పార్వతమ్మ వివరించారు. ఏదేమైనా వనపర్తిలో నా తమ్ముడు రేవంత్ నన్నొక సెలబ్రిటీ చేశాడు అంటూ ఆమె పొంగిపోయారు. ఇక, సీఎం రేవంత్ రెడ్డి కూడా పార్వతమ్మ ఇంటికి వెళ్లడంపై సోషల్ మీడియాలో స్పందించారు. అక్షరాలతో రాయలేని ఆనందం... మాటలతో చెప్పలేని మధుర జ్ఞాపకం... అక్కతో ఈ తమ్ముడి అనుబంధం అంటూ కవితాత్మకంగా అభివర్ణించారు. అంతేకాదు, తన పర్యటన వీడియోను కూడా పంచుకున్నారు.

# చేయి చేయి కలుపుదాం - సమాజ మార్పుకై పాటుపడదాం..!!

దొంగలతో జాగ్రత్త..



**కడప పెన్ పవర్ మార్చి 2.** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని క్రాస్ రోడ్ వద్ద కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్ సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.. సర్కిల్ ఇన్స్పెక్టర్ రోషన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఉన్నటువంటి బంగారు నగదు జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచనలు ఇచ్చారు.. అలాగే కమలాపురం పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు పాల్పడినట్లయితే వెంటనే పోలీస్ వారికి తెలియజేయండి.. మీ వివరాలను గొప్పంగా ఉంచుతామానారు.సబ్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మైనర్ పిల్లలకు తల్లిదండ్రులు వాహనాలు ఇస్తే మీ పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అదేవిధంగా ప్రతి ఒక్కరూ మీ పిల్లల నడిబడకును ప్రతిరోజు గమనిస్తూనే ఉండాలని తెలియజేసినారు. అలాగే గ్రామ పెద్దలు కూడా చొరవ తీసుకొని మీకు సంబంధించిన మీ పరిసర ప్రాంతాలలో గంజాయి అమ్మకాలు ఎక్కడైనా జరిగినా, కొన్న వారిని చూసినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించండి.

# పెన్ పవర్

## వై.ఎస్.ఆర్. కడప అన్నమయ్య జిల్లా

## బాలాయపల్లి స్మశాన వాటికను ఎస్సీ సబ్

ప్లాన్, మరియు పంచాయతీ నిధులతో పనులు చేపట్టాలి..





**కలసపాడు మార్చి 2 పెన్ పవర్.** కాశి నాయన మండలంలోని బాలయ్య పల్లె స్మశాన వాటికను పంచాయతీ నిధులతో కానీ, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో కానీ వెంటనే పనులు చేపట్టాలని ఎస్సీ కాలనీ గ్రామ పెద్ద ,ముండ్లపాటి. రాబర్ట్ తెలిపారు. వివరాల్లోకెళ్తే, మా గ్రామం ఏర్పడినప్పటి నుండి ఇంతవరకు, చనిపోయినటువంటి మృతదేహాలను సుమారు ఒకటిన్నర కిలోమీటర దూరం మోసుకొని పోయి పులిగాళ్ల వాగులో రాళ్ళల్లో పూడ్చి, అక్కడే వాళ్ల బావిలో స్నానం చేసి వచ్చేటువంటి వారం, అయితే ఆ వాగులో నీరు చెట్టు పనులు చేసి అన్ని సమాధులను వాగులో కలిపి వేశారు. అయితే మా గ్రామంలో
135 కుటుంబాలు కలవు. వీరికి ప్రభుత్వం వారు స్మశాన వాటిక కోసం 40 సెంట్లు ఇచ్చారు. అయితే ఇంతవరకు ఆ స్థలం చుట్టూ హద్దులు కానీ, ఫినిషింగ్ కానీ, ఏమీ లేకపోవడంతో పక్కనే ఉన్న భూస్వాములు సాగు చేసుకుంటూ వస్తున్నారు. రాను రాను ఆ స్థలం కూడా అన్యాక్రాంతమైపోయే పరిస్థితి ఉన్నది. కనుక ఉన్నతాధికారులు అన్యాక్రాంతమైపోతున్న స్మశాన భూములపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఆ ప్రాంతంలో చుట్టు ప్రహరీ గోడ ,ఒక బోరు, అక్కడక్కడ చిన్నచిన్న తొట్లు నిర్మించాలని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి కాలనీలను అభివృద్ధి చేయాలని బాలాయపల్లె ఎస్సీ కాలనీవాసుల తరపున గ్రామ పెద్ద రాబర్ట్ కోరారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల గిరి ప్రదక్షణ ఉభయదారులు అవ్వడం మా

# పూర్వజన్మ సుకృతం - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి





**( శ్రీకాళహస్తి/ మార్చి2 పెన్ పవర్ ప్రతినిధి)**
శివయ్య చల్లని చూపుతో ప్రజలందరూ బాగుండాలి.
గిరి ప్రదక్షిణ ఉభయదారులు బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి దంపతుల మరియు వారి కుటుంబ సభ్యులు ముందుగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలోని వాహన మండపం నుండి స్వామి అమ్మవార్లతో బయలుదేరి నాలుగు మాడ వీధిల మీదుగా గిరిప్రదక్షిణకు వెళ్లారు.

ఈ కార్యక్రమంలో దేవస్థాన మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఉమ్మడి చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు,కూనాటి రమణయ్య యాదవ్,పగడాల రాజు, ఉత్తరాజి శరవణ కుమార్,గరికపాటి చంద్ర,కంఠ ఉదయ్ కుమార్, మున్నా రాయల్, జై శ్యామ్ రాయల్, శ్రీవారి సురేష్, ముని రెడ్డి ,పంతులు, చెంచయ్య నాయుడు, చిందేపల్లి మధు, పటాన్ ఫరీద్, ఆర్కార్డ్ ముత్తు,మధు రెడ్డి, మణికుమార్, మల్లీ మొదలియార్, యుగంధర్ రెడ్డి, అప్పని సుధాకర్, డాక్టర్ శంకర్, అట్ల రమేష్,ఆర్కార్డ్ హేమంత్,ఆర్కార్డ్ కార్తీక్, %స్త్రజ౧% రెడ్డి, మహేష్, మని,చింతా రాజేంద్ర, నారాయణ, శ్రీరాముల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## నారాయణ స్కూల్లో ఫేర్వెల్ సంబరాలు.....



**శ్రీకాళహస్తి - పెన్ పవర్,మార్చ్ 03:**
శ్రీకాళహస్తి పట్టణం లోని నారాయణ స్కూల్ నందు ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఫేర్వెల్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేయగా విద్యార్థుల ప్రార్ధన గీతంతో ప్రారంభమైంది. అనంతరం విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు సర్టిఫికెట్స్ మెడల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్ ఐ సురేష్.ప్రిన్సిపల్ ఈశ్వరయ్య మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉన్న తక్కువ సమయాన్ని సద్వినియోగం చేసుకొని బాగా చదివి మంచి ర్యాంకులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని మీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మటన్ దుకాణాల పై మున్సిపల్

# అధికారుల ఆకస్మిక దాడులు




**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 2:**గూడూరు లో ఆదివారం మునిసిపల్ అధికారులు పలు మటన్ దుకాణాల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఓ మటన్ దుకాణంలో కుళ్లిన మాంసం గుర్తిచిన అధికారులు, సదరు షాపు యజమాని కి ఫైన్ విధించారు.ప్రజలకు హాని కలిగించే విధంగా మాంసం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని ముసిపల్ అధికారులు హెచ్చరించారు.

# రంజాన్‌బిచాంద్‌బిముబారక్



**( శ్రీకాళహస్తి/ మార్చ్ 2 పెన్ పవర్ ప్రతినిధి:**నెల వంక కనిపించింది. పవిత్ర రంజాన్ మాసం ఆరంభమైంది. నెలంతా ఉపవాసాలు, పవిత్ర ఖురాన్ పఠనం, తరావీ నమాజ్ భక్తి శ్రద్ధలతో చేపట్టే ముస్లిం సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అల్లా దయతో క్రమశిక్షణ, శాంతి, సహనం, దాన గుణంతో కఠోర ఉపవాస దీక్షలు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం..

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న నేషనల్ హైవేస్ చైర్మన్






**( శ్రీకాళహస్తి/ మార్చ్ 2 పెన్ పవర్ ప్రతినిధి)**
ఈరోజు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనార్థం విచ్చేసిన నేషనల్ హైవేస్ చైర్మన్ సంతోష్ కుమార్ స్టేట్ హై వే చైర్మన్ %=ఖ% సింగ్ మరియు టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు మరియు పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, కంటా రమేష్, మిన్నల్ రవి, బుజ్జి, మునిరజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఢిల్లీ లోని ప్రెసిడెంట్ ఎస్టేట్స్, రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం అందుకున్న డిజైనర్ నాగరాజ.







**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 2.** ధర్మవరం పట్టణమునకు చెందిన చేనేత డిజైనర్ కం వీవర్ అయిన జుజరు నాగరాజు కు రాష్ట్రపతి భవన్ నుంచి ఆహ్వానం అందినట్లుగా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేనేతను ప్రోత్సాహం కల్పించుటకు వివిధ కా అమృత్ మహోత్సవ లో భాగంగా ధర్మవరం పట్టుచీరల ప్రదర్శన కోసం రాష్ట్రపతి భవన్ నందు %జుఇజూశీ% నిర్వహణకు నాగరాజు కు ఆహ్వానించారు.గత సంవత్సరం ఆగష్టు 15 న స్వతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ గారి విందుకు కూడా ఆహ్వానం అందుకున్నారు. దేశ రాజధాని లో ధర్మవరం పట్టు చీరల ప్రతేకతలను తెలుపుట ఏంతో గొప్పవిషయం అని ధర్మవరం చేనేత కార్మికులు ఏంతో సంతోషం తెలిపినారు.ఈ కార్యక్రమం నందు జుజరు నాగరాజు, చిప్పల మార్కండేయ పాల్గొంటున్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడం హర్షణీయం .

● డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప మార్చి 2.** గుర్తింపు పొందిన సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు (ఆశా కార్య కర్తలు)పదవీ విరమణ వయసును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచాలని,30 ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారికి పదవీ విరమణ తర్వాత 1 లక్షా 50 వేల రూపాయలు గ్రాట్యుటీ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయం.

42,752 మంది ఆశా వర్కర్లు లబ్ధి పొందడం ముదావహం.

180 రోజుల పాటు ఇచ్చే ప్రసూతి సెలవుల సమయం లో వేతనం ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం.

ఆశా వర్కర్లు ప్రశంసనీయమైన సేవలు అందిస్తున్నారు.ఆసుపత్రులలో ప్రసవాలను ప్రోత్సహించడం,పిల్లలకు రోగ నిరోధక టీకాలు వేయించడం,ప్రాథమిక చికిత్స అందించడం తదితర అనేక ఆరోగ్య సంబంధమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రతి ఇల్లూ ఒక ఆరోగ్య సదనం అయ్యేటందుకు ఆశా వర్కర్లు కృషి చేస్తారని వారికి ఎంత చేసినా తక్కువే అని తులసి రెడ్డి అన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించిన విధంగానే అంగన్ వాడీల సమస్యలను కూడా పరిష్కరించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటి చెత్త సేకరణ ,పారిశుద్ధ్యం పై ప్రత్యేక నిఘా!.. ఈ ఓ పి ఆర్ డి

వి.మురళి మోహన్.





**కలసపాడు మార్చి 2 పెన్ పవర్.** కలసపాడు మండలంలో పారిశుధ్యం పైన ప్రత్యేక చర్యలు తీసుకొని, ఎస్ టి పి ఎస్ డబ్ల్యూ పిసి వర్కర్లు చేసే పనుల పైన ప్రత్యేక నిఘ ఉంచాలని వారితో సమిష్టిగా పని చేయించుకోవాలని , మండల ఈవో పి ఆర్ డి, వి.మురళీమోహన్ , సర్పంచ్, శివలీల (రాంబాబు) తెలిపారు . ఆదివారం ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య కార్మికులు చేస్తున్నారా! లేదా, అని కలసపాడులోని కొన్ని వీధులను పరిశీలించారు. అనంతరం విస్తరణాధికారి మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు వేతనాలు గ్రామపంచాయతీ నిధుల నుండి ఆయా సర్పంచ్లతో మాట్లాడి, విడుదల చేస్తున్నామని అన్నారు . మన గ్రామం, మన పంచాయతీ ,మన పరిశుభ్రత, లో ప్రతి ఒక్కరము పాలి భాగస్తులైనట్లయితే చుట్టు పరిసర ప్రాంతాలు కూడా శుభ్రంగా ఉంటాయని అన్నారు. సేకరించిన చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రాల్లో మాత్రమే వేయాలని వారు తెలిపారు. ఎస్ డబ్ల్యూ పిసి కేంద్రాలలో త్వరలోనే వర్మీ కంపోస్ట్ ఎరువుగా తయారు చేసేందుకు వానపాములను వదులుతున్నామని ఆయన తెలియజేశారు. సంపద తయారీ కేంద్రాలను ప్రతి పంచాయతీ లో తిరిగి పునరుద్ధరించాలని సెక్రటరీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కలసపాడు సర్పంచ్ ఎస్డబ్ల్యూపీస్ వర్కర్లు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన







**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ కడప. మార్చ్ 2 .**

కడప జిల్లా కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో మదర్ థెరిసా చారి %స్త్రఎ%టబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ""ఉచిత వైద్య శిబిరము"" నిర్వహించడం జరిగినది.. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ మహేష్ బృంగి, డాక్టర్ జాకోబ్, డాక్టర్ షాహిస్తా పాల్గొన్నారు.. డాక్టర్ మహేష్ బృంగి మాట్లాడుతూ సమాజంలో పేద ప్రజలకు మా వంతు సహాయంగాను ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అలాగే కడప కడప పట్టణంలో మా ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వంద పడకలు ఏర్పాటు చేయగలిగానాము.. ఇందులో మేజర్ గా జనరల్ మెడిసిన్ విభాగము, జనరల్ సర్జరీ, గైనిక్, ఆర్థో విభాగము, చిన్నపిల్లల విభాగము ఉన్నాయన్నారు.. ఆర్థో విభాగంలో ఆరోగ్యశ్రీ, ఈ హెచ్ ఎస్ (%జునూ%) ద్వారా ఉచిత సేవలు అందించవచ్చని తెలిపారు..డాక్టర్ జాకోబ్ మాట్లాడుతూ పేద ప్రజలు సుదీర్ఘ ప్రాంతాలలో ప్రజలకు కార్పొరేట్ వైద్యం గురించి అవగాహన కల్పించడమే మా హాస్పిటల్ యొక్క ఉద్దేశం అన్నారు.. ఈ వైద్య శిబిరానికి ఎముకలు నరములకు సంబంధించిన వ్యాధిగ్రస్తులు మరియు ఇతర వ్యాధిగ్రస్తులు దాదాపు 200 పైబడిన ప్రజలు పాల్గొని తమ వ్యాధికి సంబంధించిన మందులను ఉచితముగా తీసుకువెళ్లారు.. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ రామ సుబ్బారెడ్డి మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కుమార్ ట్రస్ట్ సభ్యులు విగ్నేష్,సునీల్, సుబ్బరాయుడు,వీరశివా రెడ్డి, శీలం శ్రీనివాసులు ప్రైమ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బంది కళ్యాణ్, లక్ష్మి నరసయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు..

# క్యాలెండర్ ఆవిష్కరణ.హాండ్స్ 4 యు.

**కడప పెన్ పవర్ మార్చి 2.** హాండ్స్ 4 యు స్వచ్ఛంద సేవా సంస్థ రూపొందించిన నేను ఒక రక్తదాతను మరి మీరు అనే ఒక పోస్టర్ను తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో రక్త కొరత ఏర్పడుతుంది కడప జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలి మరియు మీ మిత్రులతో కలిసి కూడా రక్తదానం చేపించాలని యువత రక్తదానం చేయుటకు కదిలి రావాలని తెలిపారు సంస్థ వ్యవస్థాపకులు సుబ్బారావు కొన్ని ఏళ్లుగా రక్తదానం పట్ల ఒక ఉద్యమంలా చేస్తున్నాడు వారికి కూడా మా అందరి తరపున అభినందనలు తెలిపారు కార్యక్రమంలో పాలకొండల దేవస్థానం చైర్మన్ రెడ్డయ్య యాదవ్ గారు 40 వ డివిజన్ ఇంచార్జ్ కర్నాటి ఓబుల్ రెడ్డి 47 వ డివిజన్ నాయకులు జయదేవ్ రెడ్డి జిల్లా కార్యదర్శి పోలిరెడ్డి యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ చేసిన టీడీపీ పార్టీ ఇంచార్జి , కె యు డి ఏ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి





**7 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి శ్రీకారం**

**కోడూరు మండలం మైసూర్ వారి పల్లి పంచాయతీ శాంతినగర్ నందు ఆర్వో వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ**

**పెన్ పవర్ అన్నమయ్య మార్చ్ 2.**

రైల్వే కోడూరు నియోజకవర్గం కోడూరు మండలం మైసూరివారి పల్లి పంచాయతీ శాంతినగర్ నందు ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకుని ఏడు లక్షల రూపాయల వ్యయంతో నూతన వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి గారు అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎన్ డి ఏ కుటమి నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధితో సమాజంలో శాంతి - గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్





**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 02:**ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధి ద్వారా సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని
గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్
అన్నారు. గూడూరు తూర్పు వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ అలఘునాద స్వామి దేవాలయ అర్చక నివాసం, వాహన శాల, పాకశాల భవన ప్రారంభోత్సవాలు ఆదివారం
ఘనంగా నిర్వహించబడాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ హాజరై, భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తుల సౌకర్యార్థం ఈ కొత్త భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# మటన్ దుకాణాల పై మున్సిపల్ అధికారుల ఆకస్మిక దాడులు




**టౌన్ రిపోర్టర్ గూడూరు పెన్ పవర్ మార్చి 2**గూడూరు లో ఆదివారం మునిసిపల్ అధికారులు పలు మటన్ దుకాణాల పై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఓ మటన్ దుకాణంలో కుళ్లిన మాంసం గుర్తించిన అధికారులు, సదరు షాపు యజమాని కి ఫైన్ విధించారు.ప్రజలకు హాని కలిగించే విధంగా మాంసం విక్రయాలు చేపడితే కఠిన చర్యలు ఉంటాయని ముసిపల్ అధికారులు హెచ్చరించారు.ద

# చింతపల్లిలో శ్రీ కృష్ణ ఆలయం నిర్మాణానికిశంకుస్థాపన





**చింతపల్లి పెన్ పవర్ మార్చి 2 :**చింతపల్లి పెదపైపువీధిలో శ్రీకృష్ణ ఆలయం నిర్మాణానికి భక్తులు భూమి పూజ చేశారు. పెదపైపు వద్ద 30ఏళ్ల క్రితం శ్రీకృష్ణ విగ్రహాన్ని ప్రతిష్టిం చారు. భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు జరుపుకుంటున్నారు. తాజాగా భక్తులు నూతన ఆలయం నిర్మాణం కోసం రూ.15లక్షల నిధులు సమీక రించారు. ఈమేరకు ఆలయం నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన, భూమి పూజ చేశారు. మూడు నెలల్లో ఆలయం నిర్మాణం పూర్తి చేయాలని సంకల్పించామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈభూమి పూజలో వర్తకసంఘం ప్రధాన కార్య దర్శి పెదిరెడ్ల బేతాళుడు, హెచ్ఐడబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు. గ్రామ పె ద్దలు గోకాడ సత్యనారాయణ, చందక తాతాలు, కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించండి





**పరిటాల శ్రీరామ్ కు ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామస్థుల విజ్ఞప్తి**

**బ్యూరో రిపోర్ట్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 2.**ధర్మవరం నియోజకవర్గం, ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లి గ్రామంలో నెలకొన్న విద్యుత్తు, రహదారుల సమస్యలు పరిష్కరించాలని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ గారికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మదనపల్లి నుండి ధర్మవరం వెళ్తూ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడైపోయిన విద్యుత్ పోల్స్, విద్యుత్ లైన్లు మార్చాలని, లో వోల్టేజి సమస్య పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా వీదులలో మరికొన్ని అదనపు విద్యుత్ పోల్సు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. నీటి సమస్యను సైతం పరిష్కరించాలని, గాండ్లవారిపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లికి, వలిమిచెర్లోపల్లి నుంచి ఎస్ బ్రాహ్మణపల్లి కి లింక్ రోడ్ సౌకర్యం కల్పించాలని వినతులు ఇచ్చారు. గ్రామస్తుల విజ్ఞప్తులను వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ హామీ ఇచ్చారు..





# కడప జిల్లా మందిర అర్చక పురోహిత సహ







**ప్రముఖ్ గా విజయ భట్టార్. ప్రసార ప్రచార సహ ప్రముఖ్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ రాయలసీమ కోఆర్డినేటర్ మార్చి 2.**నంద్యాల జిల్లా నంద్యాల పట్టణం మార్చి1 ,2, తేదీలలో నంద్యాల భరతమాత ఆలయ ప్రాంగణంలోని
జి పుల్లారెడ్డి భవనంలో జరిగిన విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత సమావేశాల్లో కడప జిల్లా మందిర అర్చక పురోహిత సహ ప్రముఖ్ గా విజయ్ బట్టర్ ను నియమించడం జరిగింది. వీరితోపాటు ప్రసార ప్రచార సహ ప్రముఖ్ గా సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి , బజరంగదళ్ సహ సంయోజకులుగా
నాగిరెడ్డి మహేశ్వరరెడ్డి, దివాకర్, ప్రాంత దుర్గా వాహిని సంయోజిగా ముమ్మడి మేఘనారెడ్డిని , జిల్లా సత్సంగ సహ ప్రముఖ్ లుగా క్రిష్టిపాటి చిన్న బసిరెడ్డి , శ్రీధర్ శర్మ , జిల్లా సహకార్యదర్శులుగా విశ్వనాధ్ రెడ్డి, త్రివిక్రమ్ లను విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అధ్యక్ష కార్యదర్శులు నంది రెడ్డి సాయి రెడ్డి, పర్రె కోటేశ్వరరావు, భాగ్యనగర సంఘటనా మంత్రి గుమ్మల్ల సత్యంజీ, ఆంధ్రప్రదేశ్ సంఘటనామంత్రి శ్రీనివాస్ రెడ్డి, దక్షిణాంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షులు ఎర్రం విష్ణువర్ధన్ రెడ్డి గార్ల ద్వారా నియామకం జరిగినది. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షులు నందారపు చెన్న కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు కొండపల్లి వెంకట సుభాష్ కుమార్, నిమ్మకాయల వెంకట్రామిరెడ్డి,
పూలు కుంట మాలినీ రెడ్డి, జిల్లా కార్యదర్శి మనోహర్ రెడ్డి, జిల్లా కోశాధికారి రమణ రావు, ప్రాంత ధర్మచార ప్రముఖ్ బెస్త వేముల రామ మహేష్, అమర్నాథ్ శెట్టి సహకార్యదర్శి,
బజరంగదళ్ జిల్లా సంయోజక్ చంటి, సంజీవరాజు , సురేంద్రలు తదితరులు పాల్గొన్నారు.

# 24 లక్షల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన టీడీపీ పార్టీ ఇంచార్జ్ కేయూడిఏ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి







**పెన్ పవర్ అన్నమయ్య మార్చ్ 2.**
కోడూరు మండలం శెట్టిగుంట హరిజనవాడ నందు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం
గ్రామంలో ప్రతి వీధి వీధికి సిమెంటు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం
కూటమి ప్రభుత్వంతో గ్రామాల్లో అభివృద్ధికి బాటలు
కోడూరు మండలం శెట్టిగుంట గ్రామం నందు 24 లక్షల రూపాయల వ్యయంతో సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించడానికి వచ్చిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మొక్క రూపానంద రెడ్డి కి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు నాయకులు అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన రూపానంద రెడ్డి గారు... భూమి పూజ అనంతరం గ్రామంలో పర్యటించగా గ్రామస్తులు గ్రామంలో విద్యుత్ తీగలు కిందకు ఉన్నాయని తెలపగా వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ప్రమాదం జరగకుండా వెంటనే సమస్యను పరిష్కరించాలని తెలిపిన ముక్కారూపానంద రెడ్డి . లిఈ కార్యక్రమం లో కే యూ డి ఏ కూటమి నాయుకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన మెగా ఉచిత వైద్య శిబిరం..





**కురుపాం , పెన్ పవర్, మార్చి- 2,** మండలంలోని బియ్యాలవలస పంచాయతీ మూలిగూడ జంక్షన్ (దురబిల్లి జంక్షన్ ) వద్ద ఆదివారం బిగ్ టివి ఆధ్వర్యంలో ఎస్ సోసైటీ స్వచ్చంద సంస్థ కార్యదర్శి షేక్ గౌస్ మరియు బియ్యాల వలస సర్పంచ్ పువ్వల అజారీ సంయుక్త సహకారంతో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది.
ఈ వైద్య శిబిరానికి దురబిల్లి, మంత్రజోల, రంగుపురం, కుశబాడీ, సేకుపాడు, గుజ్జుపాడు గ్రామాల నుంచి సుమారు 120 మందికి పైగా రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు.
ముందుగా సర్పంచ్ పువ్వల అజారి రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.
వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు కురుపాం, రేగిడి, దుడ్డుకల్లు హాస్పటల్ వైద్యులు శంకరావు, స్వాతి, సుకృత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసారు.
ఈ సందర్భంగా వైద్యులు, మాట్లాడుతూ మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన బిగ్ టివి యాజమాన్యానికి ఎస్ సొసైటి సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు.
ఈ వైద్య శిబిరంలో బియ్యాల వలస మాజీ సర్పంచ్ పువ్వల పత్తి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డెక్కిన టిడ్కో గృహాల లబ్ధిదారులు

- మౌలిక సదుపాయాలు కల్పించి గృహాలు అప్పగించాలి
- బ్యాంకులకు వడ్డీ కట్టలేక లబ్ధిదారులు ఇబ్బందులు
- న్యాయం చేయండి మహా ప్రభో అంటూ ఆవేదన



**గాజువాక పెన్ పవర్, మార్చి 02:**విశాఖ జిల్లా,గాజువాక జోన్ పరిధి,65 వ వార్డు,భానోజి తోటలో పదేళ్ల క్రితం నిర్మించిన టిడ్కో గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించపోవడంపై లబ్ధిదారులు ఆందోళనకు దిగారు.సీపీఐ గాజువాక శాఖ ఆధ్వర్యంలో టిడ్కో గృహాల వద్ద ఆందోళన చేపట్టి నినాదాలు చేశారు.ఇటీవల రాష్ట్ర బడ్జెట్ లో కేటాయించిన నిధులతో టిడ్కో గృహాల్లో సదుపాయాలు కల్పించి తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలని సీపీఐ కార్యదర్శి కశిరెడ్డి సత్యనారాయణ డిమాండ్ చేశారు

## గాజువాక హైస్కూలుకి కుర్చీలు అందజేసిన పూర్వ విద్యార్థులు కేఎన్ఆర్,చట్టి గోపి తదితరులు



**గాజువాక : పెన్ పవర్, మార్చి02**
జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు బిజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు టిడిపి నాయకులు చట్టి గోపి తదితరులు కలసి 50 కుర్చీలను స్కూల్ హెడ్ మాస్టర్ విజయప్రశాంతి కి ఆదివారం ఉదయం హైస్కూలు కి వెళ్లి అందజేశారు. సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ తల్లి తండ్రులు తరువాత గురువులు దైవ సమానులు అని అన్నారు. తాము 1990-91 లో ఇదే పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదో తరగతి వరకు చదువుకున్నామని అన్నారు. తమతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒక వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో దువ్వాడ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ నర్సింగ్,డిజిటల్ ఎక్స్ ప్రెస్ యజమాని బాలాకుమార్,ఎస్.పిల్ కృష్ణారెడ్డి,చట్టి గోపి,నూకరాజు,కృష్ణ,రామకృష్ణ, రామారావు, షకీలా, కృష్ణకుమారి, శైలజ, రజియా బేగం, పల్ల వరలక్ష్మి, లక్ష్మీ, జయ,ఉదయ భాస్కర్, సుధీర్ కుమార్, మారుతి శంకర్, మల్లేశ్వరరావు, అనిల్ కుమార్, ఆనందమౌళి మరియు ఉపాధ్యాయులు సిహెచ్. కృష్ణ శాస్త్రి, సిహెచ్. బుజ్జి, ఎన్ సుహాసన్, టి అప్పారావు, సిహెచ్ శ్రీదేవి, జే దేముళ్ళు, ఎం రామారావు, జి అప్పలరాజు స్టాప్ సెక్రెటరీ, పి భీమారావు, ఎం వసుంధర తదితరులు పాల్గొన్నారు.

## బ్రాండెక్స్ కార్మికులకు రూ.15 వేతనం ఇవ్వాలి: సి.ఐ.టి.యు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మార్చి 02 :**అచ్యుతాపురం ఎస్ ఈ జెడ్ ఆదిస్తాన్ మహిళా కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, రవాణా చార్జీలు పోనూ రూ.15 వేలకు తక్కువ లేకుండా వేతన మివ్వాలని సిఐటియు డిమాండ్ చేసింది. కా ర్మికుల మెరుపు సమ్మె లో ఆమోదయోగ్యంగా వేతనాలు పెంచి, ఇతర సమస్యలు పరిష్కరిస్తా మని యాజమాన్య ప్రతినిధులు హామీ ఇచ్చి మాట తప్పారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము అన్నారు. కార్మికులకు సర్వీస్ వారిగా రూ.750 నుంచి రూ.1200 వరకు జీతం పెంచినట్లు ప్రకటించి కార్మికులకు యాజమా న్యం అన్యాయం చేసింది నిత్యవసర వస్తువుల ధరలు, విద్య, వైద్యం, కరెంటు చార్జీలు వందల శాతం పెరిగాయి కోట్లాది రూపాయలు లాభాలు ఆర్జిస్తున్న కంపెనీ కార్మికుల జీతాలు పెంపు భిక్ష వేసినట్టు వేస్తున్నారని ఇది కార్మికులను శ్రమదో పిడి చేయడమే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కలుగ జేసుకొని అదిస్తాన్ పరిశ్రమ కార్మికులకు కనీస వేతనాలు జీవోను సవరించి కటింగ్లు పోయి నెలకు 15000 రూపాయలు జీతం ఇవ్వాలి , జీతాల పెంపు కార్మికులకు సంతృప్తికరంగా లేదన్నారు. కార్మిక, సిఐటియు ప్రతి నిధులతో సంప్రదించకుండా ఏకపక్షంగా అతి తక్కువ జీతాలు పెంచిందని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 16 ఏళ్ల నుంచి వేత నాలు పెంచడంలేదన్నారు.60వేల మందికి ఉపాధి, కనీస వేతనాలు అమలుచేస్తామని ఎకరా రూపాయి చొప్పున వెయ్యి ఎకరాలు బ్రాండెక్స్ యాజమాన్యం పొందిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ రాయితీలు పొందిన యాజమాన్యం, పనిచేసే కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. కార్మికులకు జీతాలు పెంచి న్యాయం చేయకపోతే మళ్లీ మెరుపు సమ్మెకు దిగుతారని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్య క్షులు జి .దేవుడు నాయుడు ,మండల కార్య దర్శి కే .సోమునాయుడు, రాంబిల్లీ మండల కార్యదర్శి చెందక. రామకృష్ణ ,రాము, సత్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో 500 మందితో చేరిక





- 32 వ వార్డ్ నాయకులు " ఇనకోటి కొండలరావు "
- కొండలరావుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిం చిన ఎమ్మెల్యే "వంశీకృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మార్చి 2. :**32 వెయిట్ వార్డుకు చెందిన వ్యాపారవెత్త ఇన కోటి కొండలరావు ఆదివారం జనసేన పార్టీ తీ ర్థం పుచ్చుకున్నారు. జనసేన నగర పార్టీ కార్యా లయంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు, దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించబోయే జనసేన ఆవిర్భావ సభ పోస్టరును ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ ప్రజలలో జనసేన పార్టీ చేసే కార్యక్రమంలకు మంచి స్పందన వస్తుందని జనసేనలో అందరికీ భవిష్యత్తు ఉంటుందని, భవిష్యత్తు లో మరిన్ని మంచి కార్యక్రమాలు జనసేన పార్టీ అధినేత మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్ప దతారన్నారు, ఈ విధముగా కొండలరావు పార్టీలో జాయిన్ అవ్వడం ఎంతో అన్నం దాన్ని ఇచ్చిదాన్నారు, అనంతరం కొండలరావు గారు మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో వంశీకృష్ణ చేపట్టిన అభివృద్ధి ప నులకు అక్రర్షితుడునై జనసేనలో చేరానన్నా రు. 32వ వార్డుకు చెందిన వివిధ కులాలకు చెందిన వారంతా జనసేనలోకి తనతో పాటే సుమారు 500 మంది మద్దతుగా వచ్చారన్నా రు, ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ జనసేన నేతలు హాజరై మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో చౌడవాడ వరహాలనాయుడు, ఆళ్ల అచ్చిబాబు, చౌడవాడ నాయుడు తదితరులు జనసేన పార్టీలో చేరారు, ఈ కార్యక్రమం లో సౌత్ సమన్వయకర్త శివప్రసాద్ రెడ్డి,32 వ వార్డ్ జనసేన అధ్యక్షులు తెలుగు అర్జున్, కార్పొ రేటర్ కందులనాగరాజు, మహిళ నాయకురాలు తెలుగు లక్ష్మి, మరియు 32 వార్డ్ జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ స్వామియాజులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఉప ముఖ్యమంత్రి



**కురుపాం, పెన్ పవర్, మార్చి-2:**కురుపాం ఎంపీటీసీ స్వామియాజులు కుమారుడు మూడు రోజులు కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్తు రాజు లు ఆదివారం కురుపాం లో ఉన్న ఎంపీటీసీ స్వామి యాజుల ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు.సంఘటన ఏ విధంగా జరిగిందో అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని ఓదార్చారు. ఈ పరామర్శ లో వీరితోపాటు మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1/70 చట్టంపై అసెంబ్లీలో ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి



- ఈనెల 6,7 తేదీలలో రిలే నిరాహార దీక్షలు విజయవంతం చేయండి
- అఖిలపక్ష రాజకీయ, ప్రజాసంఘాల ఐక్యవేదిక పిలుపు

**పాడేరు,పెన్ పవరు 02.**అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ లో 1/70 చట్టం పై ఆయన పాత్రుడు వాక్యాల నిరసిస్తూ 48 గంటల బంద్ సందర్భంగా సీఎం నారా చంద్రబాబునాయుడు 1/70 చట్టంపై గౌరవిస్తున్నం,రద్దు చేసే ఆలోచన లేదు అని ఎక్స్ వేదికగా ప్రకటించడం హర్షిస్తున్నాం కానీ.ఆదివాసి ప్రాంతం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో ఆదివాసి ప్రాంతం అడవులంతా అధాని,అంబానీ కట్టబెట్టి ఆదివాసులకు నిర్వాసితులుచేసే కుట్రలో పాల్గొంటుంది.1/70 చట్టంపై అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి స్పష్టమైన ప్రకటన చేయాలి, ఆదివాసులకు క్షమాపణ చెప్పాలి అఖిలపక్షం ప్రజా సంఘాల డిమాండ్ చేస్తుంది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మానపాడల్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాలదేవ్,గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,బూడిద చిట్టిబాబు, సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ: అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 3 కనీసం ప్రస్తావన లేకపోవడం,ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జీవో నెంబర్ 3 కు చట్టబద్ధత కల్పిస్తూ ఆదివాసి ప్రాంతంలో ఆదివాసులకు ఉద్యోగాలు ఉండేలా తమ ప్రభుత్వం వస్తే కట్టుబడి ఉంటామని అరుకు సభలో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడిన పరిస్థితి ఉంది. 100% ఉద్యోగ ఉపాధ్యాయ రిజర్వేషన్ చట్టంని అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని,బడ్జెట్లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు17 వేల కోట్లు కేటాయించాలి,గిరిజన సలహా మండలి టి.ఏ.సి నీ వెంటనే నియమించాలి ఆదివాసి ప్రాంతంలో ఊడల మర్రి లా విస్తరణ బినామీ,వ్యవస్థను మరియు వలస నిరోధక చర్యలు కోసం అసెంబ్లీలో చట్టం చేయాలని అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చర్చించి ఈనెల 6, 7 తేదీలలో నిరాహార దీక్షలు పాడేరు ఐ.టి.డి.ఏ ముందు చేయటానికి అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాల ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్ మల్లమ్మ ఆదివాసి సంఘం,కే అరుణ, శ్రీలత, రాజశేఖర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి,చిన్నారావు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు, రాజు ఆదివాసి సేన,భాను సిహెచ్ రావు కాంగ్రెస్, చంటిబాబు సిపిఐ మండల కార్యదర్శి,లక్ష్మణరావు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, సీత, చిన్నమ్మి, అశోక్ కుమార్, బుల్లెమ్మ,,శైలు,భీముడు డిఎల్ఓ జిల్లా ప్రధాన కార్యదర్శి,కృష్ణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు,సోంబాబు తదితరులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఎం.ఎల్.సి (శాసన మండలి సభ్యుని)గా అవకాశం కల్పించాలి.

- ఆర్.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు



**కురుపాం, పెన్ పవర్, మార్చి -02,** పెద్దల సభకు గిరిజనుల కు అవకాశం కల్పించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రొబ్బా లోవరాజు కోరారు . ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా 10 లక్షల జనాభా ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ ప్రకారం ఎంపీగా,ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది.కానీ మైదాన ప్రాంతంలో సుమారుగా ఇరవై లక్షలు జనాభా ఉన్నటువంటి గిరిజనుల కోసం వాళ్ళు తరపున శాసనసభలో గాని శాసనమండలిలో గాని వాళ్ళ సమస్యలపై ప్రస్తావన చేయడానికి అవకాశం లేకుండా పోతుందన్నారు. దాని వలన వాళ్ళు పడుతున్నటువంటి బాధలు వాళ్ళ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఉండే పరిస్థితి నేటికీ కూడా ఉంది మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు అటు కలెక్టరేట్ గాని ఇటు ఐటిడిఎ గాని ఎటు తెలియకపోవడం చాలా బాధాకరం అందుకని మైదానం ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వాళ్లకు ఉన్నటువంటి సమస్యలు కూడా చట్టసభల్లో ప్రస్తావన చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఆలోచించి మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని కోరుతున్నాం.

## శాసన మండలి సభ్యునిగా అవకాశం కలిపించాలి. రొబ్బ లోవరాజు.



**గుమ్మలక్ష్మీపురం. 2 పెన్ పవర్ :**కూటమి ప్రభుత్వం గిరిజనులకు ఎమ్మెల్సీ (శాసన మండలి సభ్యుని)గా అవకాశం కల్పించాలని ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బ లోవరాజు కోరారు.
రాష్ట్రంలో సుమారు 10 లక్షల జనాభా ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు రిజర్వేషన్ ప్రకారం ఎంపి, ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది.కాని మైదాన ప్రాంతంలో సుమారుగా ఇరవై లక్షలు జనాభా ఉన్నటువంటి గిరిజనుల కోసం వాళ్ళు తరపున శాసనసభలో, శాసనమండలిలో వాళ్ళ సమస్యలపై ప్రస్తావన చేయడానికి అవకాశం లేకుండా పోతుందని అన్నారు.దాని వలన వారు పడుతున్నటువంటి బాధలు, సమస్యలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలియకుండా ఉండే పరిస్థితి నేటికీ కూడా ఉందని అన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు అటు కలెక్టరేట్, ఇటు ఐటిడిఏ ఎటు తెలియకపోవడం చాలా బాధాకరం అన్నారు. అందుకోసం మైదానం ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వాళ్లకు ఉన్నటువంటి సమస్యలు కూడా చట్టసభల్లో ప్రస్తావన చేయడానికి అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్ద మనసుతో ఆలోచించి మైదాన ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తారని కోరారు.

# రోజాకు రుణం తీరినట్లేనా...వైసీపీకి కొత్త గాలి !



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ మంత్రి వైసీపీ ఫైర్ బ్రాండ్ అయిన ఆర్కే రోజాకు నగరి నియోజకవర్గంతో రుణం తీరినట్లేనా అన్న చర్చ జోరుగా సొంత పార్టీలోనే సాగుతోంది. ఆమెకు వైసీపీలో మూడు సార్లు ఇక్కడ టికెట్ ఇస్తే రెండు సార్లు గెలిచారు. అది కూడా తక్కువ మెజారిటీతోనే ఆమె గట్టెక్కారు. అయినా సరే జగన్ ఆమె కోరిక అయిన మంత్రి పదవిని ఇచ్చి తీర్చారు.వైసీపీలో రోజా చేసిన సేవలకు గానూ పార్టీ కూడా తగిన విధంగానే న్యాయం చేసింది అని అంటున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో రోజాకు టికెట్ దక్కదని అంతా అనుకున్నారు. మొత్తానికి మొత్తం నియోజకవర్గం వైసీపీ క్యాడర్ ఆమెకు దూరం అయిపోయింది. పార్టీలో మెజారిటీ నేతలు అంతా ఆమెకు టికెట్ వద్దు అన్నారు. అయినా జగన్ ఇచ్చారు. దాంతో ప్రత్యర్ధి పార్టీ అయిన టీడీపీకి అక్కడ 50 వేల పై చిలుకు మెజారిటీ వచ్చింది.ఈ క్రమంలో వైసీపీ ఎత్తిగిల్లాలంటే ఏమి చేయాలన్నది జగన్ ఆలోచన చేస్తున్నారు అని అంటున్నారు. పార్టీ నియోజకవర్గం ఇంచార్జిని మార్చాల్సిందే అన్న డిమాండ్ మీద వైసీపీ అధినాయకత్వం ఇపుడు సీరియస్ గానే ఫోకస్ పెట్టింది అని అంటున్నారు. దాంతో మాజీ మంత్రి దివంగత టీడీపీ నేత అయిన గాలి ముద్దు క్రిష్ణమనాయుడు కుటుంబం నుంచి రెండవ కుమారుడు గాలి జగదీష్ తన సొంత అన్న గాలి భాను ప్రకాష్ తో విభేదాలు కొనసాగిస్తున్నారు. గాలి భాను ప్రకాష్ ఎమ్మెల్యే అయినా తమ్ముడు మాత్రం తన రాజకీయం వేరు అని చెప్పేస్తున్నారు.ఆయన వచ్చే ఎన్నికల్లో నగరి నుంచి పోటీ చేయాలని చూస్తున్నారు. దాంతో ఆయనను వైసీపీలోకి రప్పించి ఫ్యాన్ ని అక్కడ గుర్రున తిప్పాలని వైసీపీ చూస్తోంది అని అంటున్నారు. గాలి ముద్దు క్రిష్ణమనాయుడు పలుకుబడితో జగదీష్ సొంత కష్టం వైసీపీ బలం అన్నీ కలిస్తే 2029 ఎన్నికల్లో వైసీపీ జెండా అక్కడా ఎగరేయాలని ఆ పార్టీ చూస్తోంది.
దీంతో గాలి జగదీష్ వైసీపీ తీర్థం పుచ్చుకోవడం ఖాయమని అంటున్నారు. నిజానికి చూస్తే గాలి జగదీష్ చేరిక వైసీపీలో ఎపుడో జరగాల్సి ఉందని అంటున్నారు. అయితే ఈ విషయం మీద వైసీపీ మాజీ మంత్రి రోజా అధినాయకత్వంతో నేరుగా మాట్లాడి అభ్యంతరం వ్యక్తం చేశారు అని అంటున్నారు.
అయితే ఆమెకు వేరే ఆల్టర్నేటివ్ పోస్టు ఇస్తామని ఆమె సేవలని కూడా పార్టీ ఉపయోగించుకుంటుందని నచ్చ చెప్పారని అంటున్నారు. అయినా సరే నగరి నియోజకవర్గం తనకు కాకుండా వేరే వారికి చాన్స్ ఇస్తే రోజా ఎలా రియాక్టు అవుతారో చూడాల్సి ఉంది.అయితే
ఎవరు అభ్యంతరం పెట్టినా వైసీపీ అధినాయకత్వం ఇప్పటికే డెసిషన్ తీసుకుందని అంటున్నారు. ఈ మొత్తం పరిణామాల క్రమంలో రేపో ఎల్లుండో గాలి జగదీష్ వైసీపీ కండువా కప్పుకోవడం ఖాయమని అంటున్నారు. మొత్తానికి చూస్తే నగరి నియోజకవర్గంలో కొత్త గాలి వీచడం ఖాయమని అంటున్నారు. దాంతో రోజాకు ఈ నియోజకవర్గంతో రుణం తీరినట్లే అని అంటున్నారు.

# ఎట్టకేలకు నెగ్గిన సర్కారు పంతం.. సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్ పై వేటు



**హైదరాబాద్ పెన్ పవర్:** సీఐడీ మాజీ డీజీ, సీనియర్ ఐపీఎస్ అధికారి సునీల్ కుమారుపై ప్రభుత్వం వేటు వేసింది. ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశీ పర్యటనకు వెళ్లారనే ఆరోపణలపై విచారణ జరిపిన ప్రభుత్వం ఆయనను సస్పెండ్ చేసింది. సునీల్ కుమార్ పై వచ్చిన ఆరోపణలపై సీనియర్ ఐఏఎస్ అధికారి ఆర్పీ సిసోడియాతో ప్రభుత్వం విచారణ జరిపింది. ఆ విచారణలో సునీల్ కుమారుపై వచ్చిన అభియోగాలు నిజమని తేలడంతో సస్పెండ్ చేశారు.డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో సునీల్ కుమార్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. అప్పటి ప్రభుత్వ పెద్దల కళ్లల్లో ఆనందం చూడటానికి అంటూ రఘురామరాజును అరెస్టు చేసి కస్టడీలో వేధించారని ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీనిపై గుంటూరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రకాశం ఎస్పీ ఈ కేసును ప్రత్యేకంగా దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు సునీల్ కుమార్ ఐపీఎస్ సర్వీస్ రూల్స్ ను పాటించలేదనే ఆరోపణలతో ప్రభుత్వం సస్పెండ్ చేసింది. 2019 నుంచి 2024 వరకు ప్రభుత్వ అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లడం, ట్రావెల్ ప్లాన్ కు విరుద్ధంగా విదేశాల్లో ఉండటంపై సునీల్ కుమార్ పై ఆరోపణలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోంది. దీనిపై విచారించిన కమిటీ నివేదిక ప్రకారం సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.తాను చేసిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినా, సునీల్ కుమారును సస్పెండ్ చేయలేదని రఘురామ ఎప్పటికప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తనపై అక్రమంగా కేసు నమోదు చేయడమే కాకుండా కస్టడీలో చట్ట వ్యతిరేకంగా తనపై దాడి చేశారని రఘురామ ఆరోపిస్తున్నారు. ఈ కేసులో విచారణకు రమ్మంటూ సునీల్ కుమారుకు కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేసేవారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం సునీల్ ను వేరే అభియోగాలు మోపి సస్పెండ్ చేయడం గమనార్హం.

# బాబు దగ్గరకే దగ్గుబాటి...అందుకోసమేనా ?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాల్లో ఎవరేమిటి అన్నది కాలం నిర్ణయిస్తుంది. కానీ ఎవరు ఎలా ఎదగాలి అన్నది వారి రాజకీయ వ్యూహాలను బట్టే ఉంటుంది. తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ పెట్టినపుడు పెద్దల్లుడు దగ్గుబాటి ఆయన వెంటే ఉన్నారు. పార్టీ ఊహాల్లో నుంచి ఉన్న నాయకుడు ఆయన. మామ గారికి చేదోడు వాదోడుగా ఉంటూ టీడీపీ 1983లో అధికారంలోకి రావడానికి తన వంతు చేయూతను ఇచ్చిన వారుగా దగ్గుబాటిని చెప్పుకోవాలి.ఆ సమయంలో చంద్రబాబు ఎక్కడ ఉన్నారు అంటే కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా. ఆయన రాజకీయంగా అప్పటికి చాలా అవగాహన ఉన్న వారుగా కనిపిస్తారు. అయితే సొంత మామ పార్టీ పెట్టినపుడు మాత్రం కాంగ్రెస్ ని వీడి రాలేదు. పైగా 1983లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధిగా హస్తం గుర్తు మీద పోటీ చేసి టీడీపీ అభ్యర్ధి చేతిలో చంద్రగిరిలో ఓటమి పాలు అయ్యారు.కట్ చేస్తే ఓటమి తరువాత బాబు టీడీపీలోకి వచ్చారు. అలా మామ దగ్గర మంచి ప్రాపకమే సంపాదించారు. టీడీపీ ప్రభుత్వం ఎన్టీఆర్ సీఎం గా 1983 నుంచి 1989 దాకా పనిచేసిన కాలంలో పార్టీలో దగ్గుబాటి చంద్రబాబు అని రెండు వర్గాలుగా ఉండేవి. అలా బాబుతో సరిసమానంగా దగ్గుబాటి రాజకీయ హవా చలాయించారు.ఇద్దరు మధ్య గ్యాప్ కూడా చాలా ఉండేదని ప్రచారం సాగింది. అయితే 1995 ఎపిసోడ్ లో మాత్రం ఇద్దరు కలసిపోయారు. ఎన్టీఆర్ ని గద్దె దించే సమయంలో బాబు వైపు వచ్చిన దగ్గుబాటి ఉప ముఖ్యమంత్రిని ఆశించారు. కానీ అది జరగలేదు దాంతో చాలా కొద్ది సమయంలోనే తిరిగి ఎన్టీఆర్ వైపు దగ్గుబాటి వచ్చారు. ఎన్టీఆర్ మరణం తరువాత ఆయన బీజేపీ కాంగ్రెస్ లలో చేరారు. ఇక 2019లో ఆయన వైసీపీలో చేరి పర్చూరు నుంచి పోటీ చేసి ఓటమి పాలు అయ్యారు.ఆ మీదట రాజకీయాలను వదిలేశారు. ఈ మొత్తం ఎపిసోడ్ లో చంద్రబాబు టీడీపీకి ముప్పయ్యేళ్ళ అధ్యక్షుడిగా కొనసాగడమే కాకుండా నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారు అలా బాబు తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకు సాగితే దగ్గుబాటి మాత్రం రాజకీయంగా ఇబ్బంది పడి చివరికి రాజకీయాలే వద్దు అనుకున్నారు.ఇవన్నీ పక్కన పెడితే చంద్రబాబుతో దగ్గుబాటి పాత వైరాలను మరచి చెలిమి చేయడం ప్రారంభించారు. ముందుగా కుటుంబ కార్యక్రమాల లో కలుసుకుని మనసు విప్పి మాట్లాడుకున్న ఈ ఇద్దరూ ఇపుడు మరింత సన్నిహితం అయ్యారు. దగ్గుబాటి బాబు ఇద్దరూ ఇలా కలవడానికి కారణం ఏంటి అంటే దగ్గుబాటి కుమారుడు హితైష్ రాజకీయం కోసమే అని అంటున్నారు.దగ్గుబాటి కుటుంబంలో వారసుడిగా ఆయనను చూడాలని అనుకుంటున్నారు. పురంధేశ్వరి బీజేపీలో ఉన్నారు. కానీ ఆమె ఈ టెర్మ్ తరువాత రాజకీయాల నుంచి తప్పుకుంటారు అన్న చర్చ సాగుతోంది. దాంతో కుమారుడి ఉజ్వల రాజకీయ భవిష్యత్తు కోసం వాళ్ళ తాత పెట్టిన పార్టీలో చేర్పించి ఆయనను కూడా ఎమ్మెల్యేగా మంత్రిగా చూడాలని ఉందని అంటున్నారు. దాంతోనే
దగ్గుబాటి బాబుకు దగ్గర అయ్యారని అంటున్నారు. తెలుగుదేశంలో ఇపుడు యువతరం ప్రతినిధిగా నారా లోకేష్ ఉన్నారు. ఆయనతో పాటుగా హితైష్ కి కూడా చోటిస్తే ఏపీలో టీడీపీకి మరింత పట్టు దక్కుతుందని అంటున్నారు. చంద్రబాబు కూడా దగ్గుబాటి మీద సదభిప్రాయంతోనే ఉన్నారు. దాంతో 2029 నాటికి టీడీపీ టికెట్ ని హితైష్ కి ఇస్తారా ఆయన పోటీ చేస్తారా అన్నదే చర్చగా ఉంది. మొత్తానికి నారా నందమూరి కుటుంబాలతో పాటు దగ్గుబాటి కుటుంబం కూడా కలిసికట్టుగా ముందుకు సాగితే ఆ రాజకీయాలే వేరు అని అంటున్నారు.

# సూట్ కేస్ లో మహిళ మృతదేహం... ఎవరీ కాంగ్రెస్ కార్యకర్త?





**హైదరాబాద్ పెన్ పవర్:** హర్యానాలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. రోహ్తక్ జిల్లాలోని సంప్లా సిటీలో మార్చి 1 ఉదయం బస్టాండ్ దగ్గర ఓ సూట్ కేసు అనుమాస్పదంగా పడి ఉంది. దీంతో... అటుగా వెళ్తున్న వ్యక్తులు దాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో.. అక్కడకు చేరుకున్న పోలీసులు సూట్ కేస్ తెరిచి చూడగా.. షాకింగ్ విషయం బయటపడింది.
అవును... హర్యానాలోని సంప్లా పట్టణంలో గల బస్టాండ్ దగ్గర ఉన్న సూట్ కేసులో ఓ యువతి మృతదేహం కనిపించడం తీవ్ర కలకలం రేపింది. ఆ మృతదేహాన్ని చూస్తే.. ఆమెను ఎవరో అత్యంత దారుణంగా హత్య చేసి సూట్ కేసులో పెట్టి పడేశారని పోలీసులు భావిస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో.. మృతురాలు కాంగ్రెస్ నాయకురాలని గుర్తించారు!వాస్తవానికి తొలుత మృతురాలిని గుర్తించనప్పటికీ.. అనంతరం ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకురాలని, ఆమె పేరు హిమాని నర్వాల్ అని పోలీసులు వెల్లడించారు. అనంతరం ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీంతో.. ఈ వ్యవహారం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుందని అంటున్నారు.ఈ సమయంలో సంప్లా పోలీసులు, ఫోరెన్సిక్ బృందం ఈ హత్య కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ సమయంలో ఆమెను గొంతు నులిమి చంపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెబుతున్నారు. ఇక.. ఈ హత్యకు వ్యక్తిగత శత్రుత్వమే కారణమా.. లేక ఏదైనా రాజకీయ కారణం ఉందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారని అంటున్నారు.ఈ సందర్భంగా స్పందించిన సంప్లా పోలీస్ స్టేషన్ ఇన్ ఛార్జ్ బిజేంద్ర సింగ్.. ఈ కేసును పరిష్కరించడానికి ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా హిమానీ ఇంటి చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోపక్క సైబర్ టీమ్ ఆమె సోషల్ మీడియా అకౌంట్లను పరిశీలిస్తోందని అన్నారు.కాగా... హిమానీ నర్వాల్ చురకైన కార్యకర్తగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రతో పాటు పార్టీలోని ప్రతీ ప్రధాన కార్యక్రమంలోనూ ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మరణాన్ని ఎమ్మెల్యే బీబీ బాత్రా ధృవీకరించారు. ఈ ఘటనపై సిట్ ఏర్పాటు చేసి దర్యాపు చేయాలని డిమాండ్ చేశారు.

# 'మా బావే నా మొగుడు..' వద్దమ్మా శాపం అంటున్న సైంటిస్టులు!



'**హైదరాబాద్ పెన్ పవర్:**'ఏమేవ్.. కాలేజీలో ఎంతో మంది నీకు ప్రపోజ్ చేస్తున్నా..ఒక్కరికీ ఓ కే చెప్పడం లేదు. ఎందుకే నీకింత పొగరు.. " అంటూ శామిలిని కాస్త కోపంగా మందలించింది శ్యామల. "నా వెంట ఎంత మంది పడినా.. నా మనస్సు మా బావకు చిన్నప్పుడే ఇచ్చేశానే..మా బావే నా మొగుడని అప్పుడే ఫిక్స్ అయ్యా..నేను పుట్టినప్పుడే మా మేనత్త కొడుకు శ్యాంసుందర్ కు ఇచ్చి పెళ్లి చేస్తామని నాకు శామిలి అని పేరుపెట్టారే.." అని సిగ్గుల మొగ్గ అయ్యింది శామిలి. ఇలా బావామరదళ్లు, మేనమామ, కోడళ్ల సరసాలు, పెళ్లిళ్లు మన దగ్గర సహజమే. తెలిసిన వాళ్లనే పెళ్లి చేసుకుంటే ఏ ఇబ్బంది ఉండదు అని ఎక్కువ మంది కుటుంబాలు, యువతీయువకులు అనుకుంటూ ఉంటారు. అయితే ఇలాంటి మేనరికపు పెళ్లిళ్లు వద్దుంటున్నా శాస్త్రవేత్తలు. మేనరికపు వివాహాలు పుట్టే పిల్లలకు శాపంగా మారుతున్నాయని హెచ్చరిస్తున్నారు. దగ్గరి సంబంధం పెళ్లిళ్లు చేసుకుంటే పుట్టే పిల్లలకు జన్యువ్యాధులు వచ్చి జీవితం నరకప్రాయం అవుతుందని సూచిస్తున్నారు.అరుదైన జన్యు వ్యాధులకు సంబంధించి 2021లో కేంద్ర ప్రభుత్వం జాతీయ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని నిమ్స్ సహ దేశంలోని 12 ఆస్పత్రులను జన్యువ్యాధులకు సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ లుగా ఎంపిక చేసింది. జన్యువ్యాధులతో వచ్చే చిన్నారులకు హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నొస్టిక్స్ లో జన్యు పరీక్షలు నిర్వహించిన అనంతరం నిమ్స్ లో చికిత్స అందిస్తున్నారు. నిమ్స్ కు జన్యువ్యాధులతో 2014లో 2,453 మంది వస్తే 2024లో ఆ సంఖ్య 12,042కు పెరిగింది. దీన్ని బట్టి అర్థం అయ్యేది మేనరికాల వల్ల జన్యువ్యాధులు పెరుగుతున్నాయని భావించవచ్చు.జన్యువ్యాధుల్లో ప్రధానంగా గౌచర్, విల్సన్ వ్యాధులు, కొందరిలో తలసేమియా, సికిల్ సెల్ అనిమియా వంటి వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయి. గౌచర్ వ్యాధిలో కొవ్వు విచ్ఛిన్నం చెందక ప్లీహం, కాలేయం వంటి అవయవాల్లో పేరుకుపోతుంది. దీంతో ఎముకలు బలహీనపడటంతో కీళ్ల వ్యాధులు దాడి చేస్తాయి. విల్సన్ వ్యాధి కాలేయంపై దాడి చేస్తుంది. కాపర్ నిల్వలు కాలేయంలో పేరుకుపోయి దాని పనితీరును దెబ్బతీస్తుంది. కొన్నాళ్లకు కాలేయ మార్పిడి చేయాల్సి వస్తుంది. దీనికి లక్షల ఖర్చు అవుతుందనే విషయం తెలిసిందే. కొన్ని సార్లు శిశువు తల్లి కడుపులో ఉన్నప్పుడే జన్యువ్యాధులు దాడి చేస్తున్నాయి. కొందరిలో పుట్టిన తర్వాత బయటపడుతున్నాయి. నిమ్స్ కు వచ్చే జన్యువ్యాధుల కేసుల్లో ఎక్కువ శాతం మేనరికాలు చేసుకున్న దంపతుల సంతానానివే కావడం గమనార్హం.జన్యువ్యాధులు రాకుండా ఉండాలంటే మేనరికపు వివాహాలు వద్దనే చెబుతున్నారు శాస్త్రవేత్తలు. ఒకే రక్త సంబంధీకుల మధ్య జరిగే వివాహాల్లో పేరెంట్స్ నుంచి పిల్లలకు, అలా తరతరాలకు డీఎన్ఏ వెళ్తుంది. జన్యువుల మ్యూటేషన్ తక్కువగా అనర్థాలకు దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు. అందుకే తల్లిదండ్రులు శాస్త్రీయ ధోరణితో ఆలోచించి పిల్లలకు మేనరికం కాకుండా బయటి వారితో వివాహం జరిపిస్తేనే జన్యు వైవిధ్యంతో పుట్టే పిల్లలు ఆరోగ్యంతో ఉంటారని సూచిస్తున్నారు. అందుకే పిల్లలకు చిన్నప్పుడే "బావే నీ మొగుడు.. మరదలే నీ పెళ్లం" అని నూరిపోయకండి అంటున్నారు.

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ గా మీనాక్షి చౌదరి!... ఎంతవరకూ నిజం?

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు సినిమాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన హీరోయిన్స్ లో ఒకరైన మీనాక్షి చౌదరిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సాధికారత బ్రాండ్ అంబాసిడర్ గా నియమించబోతోందని శనివారం నుంచి పలు కథనాలు మీడియాలో ప్రత్యక్షమైన సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక జీవో ఏదీ విడుదల కాకపోయినా ప్రచారం మాత్రం జరిగింది.ఇందులో భాగంగా... నాడు తెలంగాణ చేనేత బ్రాండ్ అంబాసిడర్ గా నటి సమంత పనిచేసినట్లుగా, ఏపీలో పూనమ్ కౌర్ ఉన్నట్లుగా.. ఏపీ మహిళా సాధికారత బ్రాండ్ అంబాసిడర్ గా మరోసారి టాలీవుడ్ నటిని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందని విస్తృత ప్రచారం జరిగింది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చింది.అవును... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సాధికారత బ్రాండ్ అంబాసిడర్ హీరోయిన్ మీనాక్షి చౌదరిని నియమించబోతున్నట్లు జరుగుతున్న ప్రచారంపై ఏపీ ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. ఈ సందర్భంగా.. ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ ఎక్స్ వేదికగా దీనిపై స్పష్టత ఇచ్చింది. ఈ ప్రచారం పూర్తిగా ఫేక్ అని తెలిపింది.ఈ సందర్భంగా... "ఆంధ్రప్రదేశ్ ఉమెన్ ఎంపవర్మెంట్ బ్రాండ్ అంబాసిడర్ గా హీరోయిన్ మీనాక్షి చౌదరిని నియమించారని సోషల్ మీడియాలో ప్రచారం పూర్తిగా ఫేక్. ప్రభుత్వం పేరుతో ఉద్దేశపూర్వకంగా ఇటువంటి తప్పుడు పోస్టులు పెడుతున్న వారిపైనా, ఫేక్ ప్రచారం చేస్తున్న వారిపైనా చట్టప్రకారం చర్యలు ఉంటాయి" అని తెలిపింది.

# ఐపీఎల్ జట్లకు భారీ షాక్.. ప్రాక్టీస్ సెషన్లపై బీసీసీఐ ఆంక్షలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 ప్రారంభానికి ముందు జట్ల ప్రాక్టీస్ సెషన్లకు సంబంధించి భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కొత్త ఆంక్షలు విధించింది. మునుపటి సీజన్‌ల మాదిరిగా ఇష్టమొచ్చినన్ని సార్లు ప్రాక్టీస్ సెషన్‌లు నిర్వహించే వెసులుబాటు లేదు. పరిమితులు విధించింది.కొత్త మార్గదర్శకాల ప్రకారం, జట్లకు ఏడు ప్రాక్టీస్ సెషన్‌లకు మాత్రమే అనుమతినిచ్చింది. ప్రతి సెషన్ ఫ్లడ్‌లైట్ల కింద మూడు గంటల వరకు ఉంటుంది. వీటిలో రెండు సెషన్‌లను జట్టుకు నచ్చినట్లు ప్రాక్టీస్ మ్యాచ్‌లు లేదా ఓపెన్ నెట్‌ల కోసం ఉపయోగించవచ్చు. అలాగే, లైట్ల కింద ఒక జట్టు ప్రాక్టీస్ గేమ్ ఆడితే, అది మూడున్నర గంటలకు మించకూడదని బీసీసీఐ నోట్‌లో పేర్కొంది. అంతేకాదు, ఈ మ్యాచ్‌లకు బీసీసీఐ నుండి ముందస్తు అనుమతి అవసరం.

**కొత్త రూల్స్ ఇవే...**

ప్రతి జట్టుకు ఫ్లడ్ లైట్ల కింద మూడు గంటల చొప్పున ఏడు ప్రాక్టీస్ సెషన్‌లకు అనుమతి.

వీటిలో రెండు జట్టుకు నచ్చినట్లు ప్రాక్టీస్ మ్యాచ్‌లు లేదా ఓపెన్ నెట్‌లు.

జట్టు లైట్ల కింద ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నట్లయితే, ఆ మ్యాచ్ వ్యవధి మూడున్నర గంటలకు మించకూడదు.

ఒక జట్టు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాలని అనుకుంటే, సైడ్ వికెట్లలో ఒకదానిపై ఆడుకోవాలి. దీనికి ముందుగా బీసీసీఐ అనుమతి అవసరం.

రేంజ్ హిట్టింగ్ కోసం ప్రతి జట్టుకు 1 సైడ్ వికెట్ కేటాయిస్తారు.

ఐపీఎల్ వేదికలలో స్థానిక మ్యాచ్‌లు, సెలబ్రిటీ టోర్నమెంట్‌లు లేదా లెజెండ్స్ లీగ్ ఆటలకు అనుమతి లేదు.

ఈ రూల్స్ లో అతి పెద్ద మార్పు.. మ్యాచ్ రోజుల్లో జట్లను ప్రాక్టీస్ చేయడానికి అనుమతించరు. దీనర్థం అన్ని ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ సెషన్‌లను ముందుగానే పూర్తి చేసుకోవాలి. వారి మ్యాచ్‌ల రోజున వార్మప్‌లు లేదా ప్రాక్టీస్ కోసం స్టేడియం సౌకర్యాలను ఉపయోగించకూడదు.

**ఆ వివాదానికి పరిష్కారం..**

రెండు జట్లు ఒకేసారి ప్రాక్టీస్ చేయాలనుకుంటే BCCI ఒక పద్ధతిని ప్రతిపాదించింది. రెండు జట్ల నిర్వాహకుల మధ్య బోర్డు మధ్యవర్తిగా వ్యవహరిస్తుంది. ఒక సెషన్ ఒకరు.. మరొక సెషన్ ఒకరు అన్నట్లు సమయాన్ని పంచుకోవచ్చు. ఆ విషయంపై జట్లు ఏకాభిప్రాయానికి రాకపోతే, రెండు జట్ల అభ్యర్థనలను దృష్టిలో ఉంచుకుని BCCI ప్రాక్టీస్ సమయాలను నిర్ణయిస్తుంది. రెండు జట్లకు సమానంగా రెండు గంటల స్లాట్‌లను సృష్టిస్తుంది.

# ఆదుకున్న అయ్యర్.. న్యూజిలాండ్ ఎదుట మోస్తరు టార్గెట్



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు తడబడ్డారు. కివీస్ ఎదుట ఓ మోస్తరు లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 249 పరుగులు చేసింది. శ్రేయాస్ అయ్యర్(79బీ 98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) టాప్ స్కోరర్. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే కష్టాల్లో పడింది. కివీస్ పేసర్లు మాట్ హెన్రీ, కైల్ జామిసన్ జోడి నిప్పులు చెరగడంతో 30 పరుగులకే 3 కీలక వికెట్లు కోల్పోయింది. గిల్(2), రోహిత్(15), కోహ్లీ(11) ముగ్గురూ నిరాశ పరిచారు. ఆ సమయంలో అక్షర్ పటేల్(42), శ్రేయాస్ అయ్యర్(79) జోడి నిలకడగా ఆడి జట్టును ఆదుకున్నారు. భారీ పార్ట్‌నర్ షిప్‌తో జట్టు స్కోర్‌ను 150 పరుగులకు చేర్చారు. ఆపై కొదిసేపటికే అక్షర్ పటేల్, శ్రేయాస్ అయ్యర్ వెనుదిరగడంతో భారత్ మళ్లీ కష్టాల్లో పడింది. దానికి తోడు కెఎల్ రాహుల్(23), రవీంద్ర జడేజా(16) మందకొడిగా బ్యాటింగ్ చేయడం జట్టును బాగా దెబ్బతీసింది. చివరలో హార్దిక్ పాండ్యా(45 బంతుల్లో 45బీ 4 ఫోర్లు, 2 సిక్సులు) పర్వాలేదనిపించాడు. విలువైన పరుగులు చేసి జట్టు స్కోర్.. 250కి చేరువగా తీసుకొచ్చాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మాట్ హెన్రీ ఒక్కడే 5 వికెట్లు పడగొట్టాడు. శుభ్‌మాన్ గిల్, విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా నలుగురూ అతడి బాధితులే. పదునైన పేస్‌కు తోడు బౌన్స్‌తో భారత బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. ఇతర బౌలర్లలో జామిసన్, ఓరూర్కే, సాంట్నర్, రవీంద్ర తలా ఒక వికెట్ తీసుకున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ: భారీ స్కోరు సాధించడంలో విఫలమైన భారత్

**టోర్నీలో చివరి లీగ్ మ్యాచ్**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్**

**50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు చేసిన భారత్**

**కివీస్ పేసర్ మాట్ హెన్రీకి 5 వికెట్లు**

**రాణించిన శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్, న్యూజిలాండ్ జట్లు ఆడుతున్నాయి. టోర్నీలో ఇదే చివరి లీగ్ మ్యాచ్. గ్రూప్-ఏలో భాగంగా జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన న్యూజిలాండ్ బౌలింగ్ ఎంచుకుంది. దాంతో, మొదట బ్యాటింగ్ కు దిగిన టీమిండియా భారీ స్కోరు సాధించడంలో విఫలమైంది. నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 249 పరుగులు మాత్రమే చేసింది. శ్రేయాస్ అయ్యర్ అర్ధ సెంచరీ చేయగా... అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా ఆకట్టుకున్నారు. కివీస్ పేసర్ మాట్ హెన్రీ 5 వికెట్లతో రాణించాడు. భారత్ కు ఈ మ్యాచ్ లో శుభారంభం దక్కలేదు. కివీస్ పేసర్ల ధాటికి 30 పరుగులకే 3 వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ (15), శుభ్ మన్ గిల్ (2), విరాట్ కోహ్లీ (11) పరుగులు చేశారు. ఈ దశలో శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ జోడీ ఆదుకుంది. అయ్యర్ 98 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులతో 79 పరుగులు చేయగా... అక్షర్ పటేల్ 61 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ తో 42 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా (45), కేఎల్ రాహుల్ (23) కూడా ఫర్వాలేదనిపించడంతో టీమిండియా స్కోరు 200 మార్కు దాటింది. జడేజా 16 పరుగులు చేశాడు. దుబాయ్ స్టేడియంలో ఈ మ్యాచ్ కు స్లో పిచ్ ను ఉపయోగించడంతో పరుగులు చేసేందుకు బ్యాట్స్ మెన్ ఇబ్బంది పడ్డారు. మరి, టీమిండియా బౌలింగ్ దాడులను తట్టుకుని కివీస్ బ్యాట్స్ మెన్ ఎలా ఆడతారో చూడాలి.

# 70 కోట్లతో నేషనల్ క్రష్ తో లేడీ ఓరియేంటెడ్!

రష్మికా మందన్నా నేడు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న హీరోయిన్. నేషనల్ క్రష్ గా నీరాజనాలు అందుకుంటుంది. 'యానిమల్', 'పుష్ప' లాంటి విజయాలు ఆమె స్థాయిని ఒక్కసారిగా మార్చడంతోనే ఇది సాధ్యమైంది. బాలీవుడ్ లో స్టార్ హీరోలతో అవకాశాలు అందుకుంటుంది. వందల కోట్ల ప్రాజెక్ట్ ల్లో భాగమవుతుంది. త్వరలో సల్మాన్ ఖాన్ తో నటించిన 'సికిందర్' సినిమాతో అలరించడానికి రెడీ అవుతుంది. స్టార్ హీరోల నుంచి యంగ్ హీరోల వరకూ అంతా రష్మికతో నటించడానికి ఆసక్తి చూపిస్తున్నారు. సినిమాలో తాను ఉంటే? అదే సినిమాకు అమ్మడు అదనపు అస్సెట్ గా మారుతుంది. దీంతో నిర్మాత లంతా వ్యాపార కోణంలో రష్మికకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇక పెర్ఫార్మెన్స్ పరంగా చెప్పాల్సిన పనిలేదు. మేకర్స్ అమ్మడి డేట్లు కోసం ఎదురుచూసే పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో రష్మిక క్రేజ్ ని గురించి ఓ బడా నిర్మాణ సంస్థ పాన్ ఇండియాలో ఓ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నట్లు లీకులందు తున్నాయి. రష్మిక తో ఓ లేడీ ఓరియేంటెడ్ సినిమా చేయాలని పావులు కదుపుతోందట. 70-100 కోట్ల బడ్జెట్ లో సినిమా చేస్తే మంచి లాభాలు వస్తాయని భావిస్తోందట. తెలుగు, హిందీ, తమిళ్ లో ఆమె మార్కెట్ తో ఇది మంచి బిజినెస్ చేయోచ్చు అన్న ఆలోచనతో ముందడుగు వేస్తున్నారుట. ఆ నిర్మాణ సంస్థ ఏది? అంటే యూవీ క్రియేషన్స్ అని తెలిసింది. రష్మిక పాన్ ఇండియా ఇమేజ్ కి తగ్గ స్టోరీ సెలక్ట్ చేసి మంచి బడ్జెట్లో సినిమా చేస్తే? మంచి బిజినెస్ కి ...వసూళ్లకు అవకాశం ఉంటుందని భావిస్తోందట. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ చర్చల దశలో ఉందని సమాచారం. ఇది జరగాలంటే రష్మిక పూర్తి స్థాయిలో డేట్లు ఇవ్వాలి. ప్రస్తుతం ఆమె నటిగా చాలా బిజీగా ఉంది. బల్క్ గా డేట్లు ఇచ్చే పరిస్థితి లేదు. అలా కేటాయించాలంటే ఏదో ఒక సినిమాని వదులుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. ప్రస్తుతం యూవీ క్రియేషన్స్ అనుష్కతో ఘాటి అనే లేడీ ఓరియేంటెడ్ చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే.





**కేతికా శర్మ ప్రతి లుక్ ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్**



**ఈ అందమైన సమిష్టిలో ప్రకృతి పావని అబ్బుర పరుస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com